# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

శనివారం

14.03.2026


# సమాజ హితమే లయన్స్ క్లబ్ అభిమతం

## - శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి

**నీలగిరి వార్త నారాయణఖేడ్ మార్చి 13 :**

సమాజ శ్రేయస్సును కాంక్షించి ప్రజలకు ఉచిత సేవలు అందించాలనే సంకల్పంతో నారాయణ ఖేడ్ లైన్స్ క్లబ్ ను స్థాపించడం జరిగిందని లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర సౌజన్యంతో కడపల్ గ్రామానికి చెందిన శేఖర్ ఆచార్య పూర్వ విద్యార్థి బేగరి శ్రీజ పెండ్లి సందర్భంగా పుస్తె మట్టలు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, అనాధలకు నిత్యవసర వస్తువులు , కుట్టుమిషన్లు, ట్రై సైకిళ్లు , వీల్ చైర్స్, మున్సిపల్ కార్మికులకు వస్త్రాలు, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజపు శ్రేయస్సు కోసం పాటుపడుతుందన్నారు . ఉచిత కంటి శిక్షల ద్వారా అనేకమందికి శస్త్ర చికిత్సలు అందించడం జరిగిందన్నారు . రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్ జోన్ చైర్మన్ రాజ్ కుమార్ , డి సి చంద్ర శేఖర్ ఆచార్య, సభ్యులు వెంకట్రావు అంజిరెడ్డి రవికుమార్ మల్లేశం ముదసిర్, యూసఫ్, బసవచైతన్య , కడపల్ మాజీ ఎంపిటిసి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కొత్తపేట నీలగిరి వార్త (మార్చి13):**

జనహృదయ నేత, పేద ప్రజల పాలిట ఆశాజ్యోతి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన నివాసం వద్ద అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఈ వేడుకలకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి చిలుక ఉపేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ నాయకులు, అభిమానులు మాట్లాడుతూ... చిలుక ఉపేందర్ రెడ్డి సేవలు మరువలేనివని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే మహా నాయకుడని కీర్తించారు. వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, మరింతగా ప్రజలకు సేవ చేసే భాగ్యం వారికి ఆ భగవంతుడు కల్పించాలని, రాబోవు రోజుల్లో రాజకీయంగా అనేకమైన ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పలు కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, అభిమానులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని చిలుక ఉపేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




# మద్యం మత్తులో చెరువులోకి దూసుకెళ్లిన కారు

## - షాద్‌నగర్ సిఐ కె. సీతారాం వెల్లడి

## - పోలీసు, డిఆర్ఎఫ్ బృందాల ఆధ్వర్యంలో కారు వెలికితీత

**షాద్‌నగర్ (నీలగిరి వార్తా ప్రతినిధి):**

మద్యం మత్తులో అతివేగంగా, అజాగ్రత్తగా కారు నడపడంతో అది నియంత్రణ కోల్పోయి చెరువులోకి దూసుకెళ్లిన ఘటన షాద్‌నగర్ పురపాలక పరిధిలో చోటుచేసుకుంది. గురువారం అర్ధరాత్రి చటాన్‌పల్లి సురసముద్రం చెరువు వద్ద ఈ ప్రమాదం కలకలం రేపింది.



**ఘటన వివరాల్లోకి వెళ్తే..**

హైదరాబాద్ అత్తాపూర్, నలంద నగర్‌కు చెందిన శ్రీకాంత్ రెడ్డి, నరేష్ అనే ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి కారులో అతివేగంగా ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో చటాన్‌పల్లి వద్ద ఉన్న సురసముద్రం చెరువు సమీపంలో వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో కారు నేరుగా చెరువులోకి దూసుకెళ్లింది. సమాచారం అందుకున్న వెంటనే షాద్‌నగర్ పోలీసులు, డిఆర్ఎఫ్ (ఙ=ఖీ) బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టాయి. తీవ్రంగా శ్రమించి కారును నీటిలో నుండి బయటకు తీశారు.

**దర్యాప్తులో తేలిన విషయాలు:**

పోలీసులు కారు నెంబర్ ఆధారంగా విచారించగా, అది రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగిర్, ర్యాలీ కాలనీకి చెందిన కాజ్జాం రామంత అనే వ్యక్తిదిగా గుర్తించారు. యజమానిని సంప్రదించగా, శ్రీకాంత్ రెడ్డి అభ్యర్థన మేరకు తాను కారు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మద్యం మత్తులో అజాగ్రత్తగా నడపడం వల్లనే కారు పూర్తిగా దెబ్బతిన్నదని, అయితే ఈ ప్రమాదంలో ప్రాణాపాయం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**కేసు నమోదు:**

కారు యజమాని రామంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు షాద్‌నగర్ పట్టణ సిఐ కె. సీతారాం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ఆస్తులకు కూడా నష్టం వాటిల్లుతుందని, ఇటువంటి బాధ్యతారహితమైన పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# టిడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరించిన

## - కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజక స్థాయి కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ.... నిత్యం జనం సమస్యలు సామాజిక సమస్య ఆర్థిక సమస్యలపైన వార్తలు రాసే జర్నలిస్టులు డైరీని తీసుకువచ్చి మరింత వన్నె తెచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఉండు మీ సమస్యల్లో భాగమైతానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు అందించింది నేటి ప్రభుత్వం జర్నలిస్టులను పట్టించుకోవడంలేదని తెలిపారు. అసెంబ్లీలో వీటిపై చర్చిస్తానన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ ప్రోత్సాహం లేదు. కేంద్ర ప్రభుత్వ సంస్థ భారత న్యూస్ పేపర్స్ రిజిస్ట్రార్(=చీ×)/ భారత ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్(ూ=+×) అనుమతి పొంది, కొన్నేళ్లుగా అష్ట కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఎంతోమంది సీనియర్ జర్నలిస్టులు నడుపుతున్న అన్ని తరహా పత్రికలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకుండా, ఎంపానల్మెంట్ చేయకుండా, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణచివేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన ఈ స్థానిక పత్రికల జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష పోవాలి. తక్షణమే అన్ని పత్రికలను గుర్తించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, జాతీయ కౌన్సిల్ సభ్యులు దామెర జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమిని నాగరాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు, పి.శంకర్, టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ స్థాయి వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి అంగూరు గోవిందరావు, ప్రచార కార్యదర్శి సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షులు మంజుల రెడ్డి, ఎం.సుస్మిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించబడనున్న పదో తరగతి (ఎస్ఎస్ సి) పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లాలోని మొత్తం 69 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (పాత సెక్షన్ 144 సిఆర్‌పిసి ) అమలులో ఉంటుందని ఎస్పీ వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరడం నిషేధం. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు లేదా మైకులు, డిజేలతో ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసి వేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందని, కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, నిషేధిత వస్తువులు తీసుకురావడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థుల ఒదరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్" తెలిపారు.



# దేవాదాయ శాఖలో చేర్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలి

## - ఎమ్మెల్యే కాలె యాదయ్య కలిసి విజ్ఞప్తి చేసిన ఎల్లకొండ గ్రామస్తులు

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

ఎల్లకొండ శ్రీ పార్వతీ పరమేశ్వరుల దేవాలయాన్ని దేవాదాయ శాఖలో చేర్చి ఆలయ అభివృద్ధి కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను ఎల్లకొండ గ్రామస్తులు కోరడం జరిగింది. శుక్రవారం నవాబుపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య ను ఎల్లకొండ మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు,గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎల్లకొండ ఆలయానికి భూమిని కేటాయించడంతో పాటు, ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలో చేర్చి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజురు చేయాలనీ వారు విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య దేవాదాయ శాఖ మంత్రి, సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఆలయానికి సంబందించిన సంబంధిత శాఖ అధికారులతో, దేవదాయ శాఖ మంత్రితో చర్చించి దేవాలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా గతంలో కూడా ఎల్లకొండ శ్రీ పార్వతీ పరమేశ్వరుల దేవాలయానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని గుర్తుచేశారు. ఇంకా దేవాలయ అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లకొండ గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.




# ఫుల్ మామిడి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవాలు ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ అబ్దుల్ రహమాన్..!!

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని పులుమామిడి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య మాట్లాడుతూ నవపేట్ మండల పరిధిలోని ఉన్నటువంటి పాఠశాలలో మన ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ విద్యార్థులచే డ్యాన్సులు మొదలుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. లేని ఇతర విధంగా పులుమామిడి గ్రామ పాఠశాలలో 130 మంది విద్యార్థులు హాజరవుతున్నారు . ఆడుతూ పాడుతూ పాఠశాలకు వస్తూ విద్యను అందుకుంటున్నారు. మండల పరిధిలోని ఏ పాఠశాలల్లోని విద్యార్థులు ఉత్తమమైన విద్యార్థులు వారిని లక్ష్యానికి చేర్చే వరకు విద్యార్థులకు విద్యను అందిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులను ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ఉన్న విద్యార్థులను అంగరంగ వైభవంగా ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ, డాన్సులు, వారికి ఉన్నతమైన విద్యను అందించే దానికన్నా ఆటపాటలు కూడా అవి ముఖ్యమని ఆయన అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారము ఉండాలని రకరకాల వెజిటేబుల్ కూరగాయలతో బ్రోచర్ను విడుదల చేశారు. పాఠశాలలో ప్రతి సంవత్సరము అనేక రకరకాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ. పాఠశాలలో ఈ సంవత్సరం ఎన్ని మందికి గ్రూప్లో పాఠశాలలో సీట్ రావడం అన్నారు. పాఠశాలకు గ్రామం చెందిన వారి ఎంత మంది దాతలు ఉంటూ. ఎన్ని ఎకరాలు ఉన్నారా భూమి, పాఠశాలలో ఫర్నిచర్, కంప్యూటర్ ల్యాబ్లు కాంపౌండ్ వాల్,వేదిక ప్రోగ్రాం కొరకు ఒక స్టేజి, విద్యార్థులకు టైలు బెల్టులు, క్రాస్ రూంలో నూతనంగా బోర్డులు, ఫర్నిచర్ ఇంతమంది దాతలు అందించినారు. ఈ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన, నవాబు పెట్ మండలం ఎంఈఓ అబ్దుల్ రెహమాన్ రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుమాండి హనుమంత్ రెడ్డి,వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్, శ్రీకాంత్, విజయ, పూలమ్మగ్రామ ఉపసర్పంచి నాగిరెడ్డి, గ్రామం పంచాయతీ కార్యదర్శి నితిన్ నాయక్, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామం పెద్దలు అంగన్వాడి టీచర్లు, డ్వాక్రా మహిళలు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ మెడికల్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**- వైద్య ,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి వినతి..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

వామపక్ష విద్యార్థి సంఘాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ మెడికల్ కళాశాలలో చదువుతున్న హౌస్ సర్జన్లు , పీజీ విద్యార్థుల స్టైఫండ్ ఇవ్వని వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వైద్య ,ఆరోగ్య, మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి మినిస్టర్ క్వాటర్స్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 27 ప్రైవేట్ మెడికల్ కళాశాలలో ఉన్నాయి పీజీ హౌస్ సర్జన్లు చదువుతున్న విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది మంత్రి సానుకూలంగా స్పందించి తక్షణమే కళాశాలలో వివరాలు తెలుసుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేస్తామని అన్నారు, ప్రజాసేవలో నిరంతరం శ్రమిస్తున్న యువ వైద్యులకు దక్కాల్సిన కనీస హక్కులను ప్రైవేటు యజమాన్యాలు కాలరాస్తున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీవో నెంబర్ 90 జూన్ 28 2025 ద్వారా పెంచిన స్టైఫండ్ హౌస్ సర్జన్లకు 29,792 .పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 67032. ఇవ్వాల్సి ఉంది కొన్ని కళాశాలలు 5000 మరియు 2000 రూపాయలు ఇస్తున్నట్టు చూపుతున్నారు, పూర్తిస్థాయిలో రాష్ట్రంలో ప్రైవేట్ కళాశాలలో అమలు చేయడం లేదు ప్రభుత్వం నిబంధనలను తుంగల్లో తొక్కుతూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు .అదేవిధంగా విద్యార్థులకు స్టైఫెండ్ ఇవ్వాలని అడిగితే విద్యార్థులను వేధిస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉంది ఎన్ఎంసీ నిబంధనల నుండి తప్పించుకోవడానికి యజమాన్యాలు విద్యార్థులకు ఇచ్చినట్టు ఆధారాలు చూపుతూ విద్యార్థుల యొక్క ఏటీఎం కార్డులను బ్యాంకు పాస్ బుక్ లు, ఖాళీ చెక్కులపై సంతకాలు తీసుకొని కళాశాల యజమాన్యాల దగ్గరనే పెట్టుకుంటున్నారు. ఇది చట్టం విరుద్ధమైనది కావున వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి తమ హక్కుల కోసం ప్రశ్నించే విద్యార్థులను ఇంటర్నల్ మార్కులు తగ్గించడం అటెండెన్స్ లేదా అని పరీక్షలకు కూర్చొని ఇవ్వకపోవడం అదనమైన డ్యూటీస్ వేయడం లాంటివి చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రైవేట్ కళాశాలపై



విచారణ జరిపించాలి మరియు ప్రతి మెడికల్ కళాశాలలో స్టైఫండ్అర్హులైన వారికి తక్షణమే అందించాలి విద్యార్థుల బయోమెట్రిక్ హాజరును ప్రభుత్వ పోర్టల్ కు అనుసంధా నించి స్టైఫండ్ నేరుగా విద్యార్థుల ఖాతాల్లో పడేలా చర్యలు తీసుకోవాలి. చాలామంది విద్యార్థులు వైద్య వృత్తిని నమ్ముకొని అప్పులు చేసి చదువుకుంటున్న విద్యార్థుల శ్రమ దోచుకుంటున్న యాజమాన్యాల తీరును అరికట్టి ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని అన్నారు ప్రైవేట్ కళాశాలలో ప్రజాప్రతినిధులు అండదండలతో తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారులు కొంతమంది చోద్యంగా చూస్తున్నారు కావున స్టైఫండ్ పెండింగ్ లో ఉన్న వాటిని తక్షణమే విద్యార్థుల కు అందించాలి మరియు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ప్రైవేటు కళాశాలలో ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలల పైన చర్యలు తీసుకోవాలని , రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి అద్దె భవనాల్లో కొనసాగుతున్న వాటికి సొంతభవనాలు నిర్మించాలి, మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్ ,అనగంటి వెంకటేష్, పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు పి ,మహేష్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పీ ,మురళి. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ నగర్‌లో అసంపూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ పనులపై స్పందించిన డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్‌లో అసంపూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ పనులను ఈరోజు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ స్వయంగా పరిశీలించారు. బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాజా బషీరుద్దీన్ గారు సమస్యను తెలియజేయగా వెంటనే అక్కడికి చేరుకుని కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించి బస్తీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రభుత్వ నిధులు మంజూరు చేసి ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ప్రారంభించగా, నిధుల కొరత కారణంగా పనులు మధ్యలోనే నిలిచిపోయాయని స్థానికులు వివరించారు.గతంలో ఇదే కమ్యూనిటీ హాల్‌లో బస్తీ వాసుల సౌకర్యార్థం బస్తీ దవాఖాన నిర్వహించబడుతూ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేది. ప్రస్తుతం నిర్మాణ పనుల కారణంగా బస్తీ దవాఖానను వేరే ప్రాంతానికి మార్చాల్సి వచ్చిందని స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా బస్తీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు మరియు స్ట్రీట్ లైట్ల సమస్యలపై పుప్పాల భాస్కర్ గారు ప్రత్యేకంగా దృష్టి సారించారు. వాటర్ వర్క్స్ మేనేజర్ ఈశ్వరయ్య గారితో కలిసి సమస్యలు ఉన్న



గల్లీలను పరిశీలించి డ్రైనేజీ సమస్యను త్వరగా పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా రెండు రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయిన స్ట్రీట్ లైట్లను తక్షణమే మార్చాలని జిహెచ్ఎంసి అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు.

# కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ని ప్రజా సమస్యలపై మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

నూతనంగా నియమితులైన కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ శ్రీ పింకేష్ కుమార్ ని జోనల్ కమిషనర్ ఆఫీసులో కుత్బుల్లాపూర్ జోన్ లోని 24 డివిజన్లలో నెలకొన్నటు వంటి సమస్యలు మరియు నూతనంగా చేపట్టవలసిన పనుల గురించి ఈరోజు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ కమిషనర్ గారిని కలిసి పలు వినతి పత్రాలు అందజేశారు...ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ గారు స్పందిస్తూ పలు సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు...మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ జోన్ లో చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నటువంటి పనులు మరియు నూతనంగా చేపట్టవలసిన పనుల గురించి కమిషనర్ గారు సానుకూలంగా స్పందించి త్వరితగతిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని తెలిపినట్లు తెలియజేశారు...
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, ఐఎన్టియుసి నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వివిధ కాలనీలా అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు



మహిళా నాయకులు మున్సిపల్ అధికారులు మరియు స్థానిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనతో కుత్బుల్లాపూర్ ను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి భౌరంపేట లోని లహరి గ్రీన్ పార్క్ నందు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు పేద విభాగాల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఔటర్ రింగ్ రోడ్ నుంచి కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారిందని తద్వారా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో రోడ్డుపై వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మంజీరా వాటర్ పైప్ లైన్ సదుపాయాన్ని కల్పించడంతోపాటు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మరింత అభివృద్ధి పరచాలని ఎమ్మెల్యే కి విన్నవించారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... మౌనిక వసతుల కల్పనలో భాగంగా గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ లోని అన్ని ప్రాంతాలలో మౌనిక వసతులు కల్పించామని, రానున్న రోజుల్లో మౌలిక వసతులను మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, లహరి గ్రీన్ పార్క్ వెల్ఫేర్



అసోసియేషన్ సెక్రటరీ వెలగపూడి శ్రీనివాస్, పాక్స్ డైరెక్టర్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, మురళి యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు ఎస్.వి. సురేందర్ రెడ్డి, ధర్మా రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ జోనల్ నూతన కమిషనర్ పింకేష్ కుమార్ లలిత్ కుమార్ నికలిసిన గుబ్బల లక్ష్మీనారాయణ మరియు మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేషాచారి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

నూతనంగా నియమితులైన కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ శ్రీ పింకేష్ కుమార్ గారిని జోనల్ కమిషనర్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సార్ నాయక్ నగర్ లో జిహెచ్ఎంసి పార్కు డెవలప్మెంట్ మరియు ఉమ్మడి (130) సుభాష్ నగర్ డివిజన్లో ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని గుబ్బల లక్ష్మీనారాయణ మరియు ఆలూరి వెంకట శేషాచారి జోనల్ కమిషనర్ గారిని కలిసి వినతి పత్రము అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ గారు మాట్లాడుతూ త్వరలో పర్యటన చేసి కిందిస్థాయి సిబ్బందితో కూడా మాట్లాడి పార్క్ డెవలప్మెంట్ మరియు డివిజన్లో ఉన్న పలు సమస్యలపై పర్యటించి పరిష్కారం అయ్యేటట్టు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేషాచారి, ఎతీం యువ నాయకులు సాయిరాం రెడ్డి, సోమేశ్వరరావు గోవిందస్వామి, కుదుపూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకన్న కాలేజీలో రిసెప్షన్ లో పనిచేస్తున్న మహిళా మీనాక్షికి రావలసిన వేత్తనం ఇప్పించిన

**- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చింతల్ లోని వెంకన్న కాలేజీ లో రిసెప్షన్ గా పనిచేస్తున్న మీనాక్షి, గత కొన్ని నెలలు నుంచి పని చేస్తుంది, మీనాక్షి అనే మహిళ, కొన్ని అనివార్య కారణాలవల్ల మీనాక్షి కి రావాల్సిన వేతనం రెండు నెలల 20 రోజుల వేతనం మొత్తం 48000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో వెంకన్న కాలేజ్ రిసెప్షన్ లో పని మానేయడం జరిగింది... ఆ మహిళ మీనాక్షికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మహిళ మిత్రురాల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఆఫీస్ వద్దకు వెళ్లి మీనాక్షి కి జరిగిన అన్యాయం గురించి వివరించారు, వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "చింతల్ లో ఉన్న వెంకన్న కాలేజ్" మేనేజ్ మెంట్ తో పలుమార్లు చర్చించి మీనాక్షి కి రావలసిన వేతనం 48000/- వేల రూపాయలు మొత్తం ఇప్పించడం జరిగింది... మీనాక్షి మాట్లాడుతూ ,నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

**తాండూరు, మార్చి 13 నీలగిరి వార్త :**

తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం తాండూరు మండలం అంతారం గ్రామంలో విగ్రహానికి పూల మాల వేసి వేడుకలు జరుపుకున్నారు. గ్రామ సర్పంచ్ జంగని లక్ష్మీ వెంకటయ్య, గ్రామ ఉపసర్పంచ్ యువకులు వడ్డె రవి , గ్రామ పెద్దలు మాజీ తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శీనివాస్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కుమ్మర కుల బంధువులు హాజరై ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగని లక్ష్మీ వెంకటయ్య మాట్లాడుతూ కవయిత్రి మొల్ల నేటి మహిళలకు ఎంతో ఆదర్శమని , రామాయణాన్ని రచించి సమాజంలో నైతిక విలువలను పెంపొందించిందని అన్నారు. కుమ్మర సంఘం నాయకులు మాట్లాడుతూ అందరి సహకారంతో మొల్లమాంబ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం తద్వారా కుమ్మర సమాజంలో ఐక్యతను పెంచడానికి ప్రయత్నించడం చాలా సంతోషకరం అన్నారు. శ్రీరాముడిపై ఉన్న భక్తి భావంతో మొల్లమాంబ మొల్ల రామాయణంను సరళ భాషలో ప్రజలకు అర్థమయ్యే విధంగా రచించడం చాలా సంతోషకరం, ఆమె జయంతి స్ఫూర్తితో మహిళలు కూడా రాణించాలని ఆకాంక్షి0చారు. పర్యావరణాన్ని కాపాడే కుమ్మర కుల వృత్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ముఖ్యంగా రాజకీయ అండదండలు మాపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అంజయ్య,అధ్యక్షుడు పాండు (దస్తగిరిపేట్) ,ప్రధాన కార్యదర్శి అనంతయ్య, సత్తన్న ,శంకరన్న, శంకర్ (దస్తగిరిపేట్) ,నర్సింలు , పందరి సత్యప్ప సాయిలు కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో ఎవరైనా డబ్బులు తీసుకుంటే చర్యలు

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, మార్చి 13 నీలగిరి వార్త :**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో ఎవరైనా డబ్బులు తీసుకుంటే చర్యలు తీసుకుంటామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం తాండూరు నియోజకవర్గంలో 2 కోట్ల 70 లక్షల విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. తాండూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తాండూరు మండలం, తాండూరు పట్టణానికి చెందిన 133 మంది లబ్ధిదారులకు రూ. 1,33,15,428/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బషీరాబాద్ మండలానికి చెందిన 73 మంది లబ్ధిదారులకు రూ. 73,08,116/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. యాలాల్ ఎమ్మార్వో కార్యాలయంలో యాలాల్ మండలానికి చెందిన 61 మంది లబ్ధిదారులకు రూ. 61,07,076/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు ఈ పథకం వరం లాంటిదన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిపొందే లబ్ధిదారులు ఎవ్వరికి నయాపైసా ఇవ్వొద్దని సూచించారు. ఎవరైనా డబ్బులు అడుగితే స్వయంగా నాకు కాల్ చేయండని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# బొల్లారం రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

- మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న బొల్లారం రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని వినతిపత్రం అందించారు. - బొల్లారం రైల్వే స్టేషన్ ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు మరియు పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ముఖ్య కేంద్రంగా ఉంది. - హైదరాబాద్ ఉత్తర ప్రాంతాలను నగరంలోని ఇతర ప్రాంతాలతో కలిపే కీలక రవాణా కేంద్రంగా ఈ స్టేషన్ ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు.- ప్రయాణికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ప్లాట్‌ఫారమ్‌లు, వేచి ఉండే గదులు, టికెటింగ్ సదుపాయాలు, ఇతర ప్రయాణికుల సౌకర్యాలు తగినంతగా లేనందువల్ల.. ప్రయాణికుల భద్రత, సౌకర్యం కోసం స్టేషన్‌ను ఆధునీకరించడం అవసరమని పేర్కొన్నారు.- ఈ నేపథ్యంలో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద బొల్లారం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని మంత్రి ని కోరారు. - ఈ పథకంలో స్టేషన్‌ను చేర్చడం వల్ల ఆధునిక సౌకర్యాలు, మెరుగైన రాకపోకలు ఏర్పడి ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.- అలాగే ఈ అభివృద్ధి వల్ల స్థానిక ప్రజలకు ప్రయోజనంకలగడమే కాకుండా హైదరాబాద్ ప్రాంతంలోని రైల్వే నెట్‌వర్క్ కూడా మరింత బలపడుతుందని పేర్కొన్నారు. - కాబట్టి బొల్లారం రైల్వే స్టేషన్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర రైల్వే మంత్రిని కోరారు.



# ప్రజాస్వామ్యంలో నాయకుల పై అసభ్యకరమైన విమర్శలు తగదు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి చెందిన పొట్ట నరేందర్ యాదవ్ సోషల్ మీడియాలో, ప్రజల మధ్య మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ల పై అవమానకరమైన మరియు అసభ్యకరమైన భాష ఉపయోగించడం తీవ్రంగా ఖండించదగిన విషయం.ప్రజల కోసం పని చేస్తున్న ప్రజాప్రతినిధులపై ఈ విధంగా అసభ్యకరంగా మాట్లాడటం రాజకీయ సంస్కృతికి విరుద్ధం. అభిప్రాయ భేదాలు ఉండొచ్చు, కానీ వ్యక్తిగతంగా దూషించడం మరియు అవమానించడం ఏ మాత్రం సమంజసం కాదు.శేరిలింగంపల్లి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకుల గౌరవాన్ని దెబ్బతీయడానికి చేసే ప్రయత్నాలను ప్రజలు ఎప్పటికీ సమర్థించరు.అందువల్లపొట్ట నరేందర్ యాదవ్ ఈ లాంటి అవమానకర వ్యాఖ్యలు వెంటనే నిలిపివేసి క్షమాపణ చెప్పాలని గట్టిగా హెచ్చరిస్తున్నాము.ఇకపై కూడా ఇలాంటి అసభ్య వ్యాఖ్యలు లేదా తప్పుడు ప్రచారం కొనసాగితే, శేరిలింగంపల్లి ప్రజలు మరియు నాయకత్వం దీన్ని తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకుంటారు.ప్రజాసేవలో ఉన్న నాయకుల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత.శేరిలింగంపల్లి ప్రజలు ఎప్పుడూ అభివృద్ధి పక్షానే ఉంటారు అని రవి యాదవ్ బృందం ఈ సందర్భంగా తెలియజేశారు.



# రామప్రభు ఆధ్వర్యంలో ఎఫ్ సి ఐ కాలనీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ 240 డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీ పార్కులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ కార్యక్రమ నిర్వాహకుడు అట్టేపల్లి రామప్రభు సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు మరియు వినోదాన్ని అందించేందుకు మ్యూజికల్ చైర్, ప్రొటెక్ట్ యువర్ బెలూన్, ఫిల్ ది వాటర్ బాటిల్, తగ్ ఆఫ్ వార్ వంటి వినోదాత్మక ఆటలను నిర్వహించారు.పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.5,000 విలువైన గిఫ్ట్, రెండవ బహుమతిగా రూ.3,000 విలువైన గిఫ్ట్ ప్రకటించారు. అలాగే పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రకటించారు.ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ మహిళలు కుటుంబ వ్యవస్థకు మూలస్తంభాలని, వారి కృషి వల్లనే సమాజం సుస్థిరంగా నిలుస్తుందని తెలిపారు. మహిళలకు గౌరవం, అవకాశాలు మరియు ప్రోత్సాహం అందించడం ద్వారా సమాజం మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నిర్వహణలో జయంశంకర్,విజయ్,శంకర్,సురేష్,బాబ్జి, చంద్రిక,సువీణ సింధూర,రాజేశ్వరి, మానస, ప్రీతి,అరుణ, సుమలత, నర్మద,



మరియు ఎఫ్ సి ఐ కాలనీ, చిరంజీవి నగర్, అమన్ కాలనీ, ఎస్ ఆర్ ఎ స్టేట్స్, టి ఎన్ నగర్, పోట్లపల్లి రెసిడెన్సీ, హేమదుర్గ అపార్ట్‌మెంట్స్ కమిటీ సభ్యులు, ఎ ఆర్ పి టీమ్ సభ్యులు, కాలనీ మహిళలు, పిల్లలు, నివాసితులు కలిసి భాగస్వామ్యం అయ్యారు.సుమారు 500 మందికి పైగా సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల ఆనందోత్సాహాల మధ్య ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# శాలివాహన సంఘశీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ శ్రీ అక్కమహాదేవి జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పి జె ఆర్ స్టేడియంలో ఘనంగా శ్రీ శ్రీ అక్కమహాదేవి జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై అక్కమహాదేవి చిత్రపటాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుష్పాంజలి ఘటించి ఆమె ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ అక్కమహాదేవి జీవితంలో ఉన్న భక్తి, త్యాగం మరియు ఆధ్యాత్మిక సందేశాలు సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఆమె చూపిన మార్గం యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. జయంతి సందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. ఈ వేడుకలను నిర్వహించిన కమిటీ సభ్యులను స్థానికులు అభినందించారు. కుదురుతే ప్రభుత్వం ఈ పండుగ రోజున సెలవు ప్రకటించాలి అని కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో చైర్మన్ ఊరిటి వెంకట్ రావు ప్రజపతి,వైస్ చైర్మన్ పేదపూడి శ్రీనివాస్ ప్రజపతి, అధ్యక్షులు పులివర్తి సుబ్బారావు, ఉపాధ్యక్షులు నిడమనూరి రమణయ్య, ప్రధాన కార్యదర్శి



మద్దిగొండ అంకమరావు, సంయుక్త కార్యదర్శి నిజాంపట్నం నరసింహారావు, కోశాధికారి మోదుకూరి శ్రీనివాస్ రావు, కార్యవర్గ సభ్యులు ఉరిటి వీరరాఘవులు, వల్లూరి గోపయ్య, ఈమని శ్రీనివాస్ రావు, మోదుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తాండూర్ అభివృద్ధి తాండూర్ దిశగా ముందుకు సాగాలి

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, మార్చి 13 నీలగిరి వార్త :**

ఆరోగ్య తాండూర్ అభివృద్ధి తాండూర్ దిశగా ముందుకు సాగాలి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనబిప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా శుక్రవారం తాండూర్ పాత మున్సిపల్ నుండి విలేమూన్స్ చౌరస్తా వరకు 5ఖ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశుభ్రమైన తాండూర్ దిశగా తాండూర్ ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికీ సహాకరించాలన్నారు. తెలంగాణ ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు, క్రీడాస్ఫూర్తిని పెంచాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితో పాటు ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు దిశగా 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ప్రతిరోజూ వ్యాయామం,క్రీడలు,నడక, ఆటల ద్వారా శారీరక-మానసిక దృఢత్వం పెరుగడంతో పాటు మన నిత్య జీవితం ఆనందదాయకంగా ఉంటుందని తెలిపారు. పాలనలో ప్రజల భాగస్వామ్యం పెంపు దిశగా ప్రతి రోజు అధికారులను,ప్రజలను భాగస్వామ్యం చేయాలనీ ఉద్దేశం 99 డేస్ కార్యక్రమంలో ప్రజలు,అధికారుల భాగస్వామ్యంతో ప్రతిరోజు కార్యక్రమాలను రూపొదించడం జరిగిందన్నారు. ఆరోగ్య తాండూర్బిఅభివృద్ధి తాండూర్ దిశగా మనందరం పార్టీలకు అతీతంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్




పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమీషనర్ మధుసూదన్ రెడ్డి, తాండూర్ ఎమ్మార్వో తారసింగ్,వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ సిబ్బంది,వాకర్స్ టీం సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదం కి గురైన అనుపర్నిచర్ షాప్ ను సందర్శించిన పి ఎ సి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ లో గల అను ఫర్నిచర్ భవనం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కాలిపోయిన విషయం తెలియగానే సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ అను ఫర్నిచర్ భవనం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా దగ్ధం అవడం దురదృష్టకరం అని, చాలా బాధాకరమైన విషయం అని, ఎటువంటి ప్రాణ నష్టం జరుగలేదు కానీ, ఆస్తి నష్టం జరిగినది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలిపారు.ఎండకాలంలో అగ్నిప్రమాదలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది అని , కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వాణిజ్య భవనాలు, వ్యాపారస్తులు అగ్నిప్రమాదాలు సంభవించకుండా అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని గాంధీ తెలియచేసారు. అధైర్య పడవద్దు అని , తన వంతు సహాయ సహకారాలు ఉంటాయి అని పి ఎ సి చైర్మన్ గాంధీ



తెలియచేసారు.ఈ కార్యక్రమంలో అను ఫర్నిచర్ అధినేత రమణ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రఘుపతి రెడ్డి , రవీందర్ రావు, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నరేందర్ బల్లా, యశవంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన

- నారే గూడెం సర్పంచ్ దీపిక దశరథ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండలం**

నవాబుపేట్ మండలం నారేగూడెం గ్రామంలో 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమాన్ని గ్రామములో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సర్పంచ్ దీపిక దశరథ్ పైన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను ఇన్వెంటనే తీర్చి ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామని పేర్కొన్నారు అదేవిధంగా అంగన్వాడి సెంటర్లో ఉన్న సమస్యలను వెంటనే శుభ్రం చేసి క్లీన్ అండ్ గ్రీన్ గా పెట్టడం జరిగిందని అండర్ డ్రైనేజీలు లో బ్లీచింగ్ పౌడర్ వాటర్ ట్యాంకుల్లో వేయడం జరిగిందని ఎన్ ఆర్ ఈజిఎస్ కింద వచ్చిన ఆరు లక్షల నిధులతో స్కూల్ పహరి గోడలను నిర్మించడం జరుగు తుందని అదేవిధంగా డ్వాక్రా మహిళ భవనానికి సంబంధించి పది లక్షల నిధులతో నిర్మించడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా అంగన్వాడి మరుగుదొడ్లకు 36వేల రూపాయలు దానితోపాటు స్కూల్ మరుగుదొడ్లకు 2 లక్షల రూపాయలు నిధులు ప్రభుత్వం చే మంజూరి ఉండడంతో ప్రణాళిక బద్దంగా పనులు చేయడం జరుగుతుందని అన్నారు గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పారిశుద్ధ పరిశుభ్రత ఉండేవిధంగా గ్రామాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా పేర్కొని గ్రామానికి సేవ చేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ దీపిక దశరథ్ పేర్కొన్నారు గ్రామంలో ఎలాంటి ఉపాధి సంబంధించిన



పథకాలు వచ్చిన ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి కష్టపడి పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్, సెక్రెటరీ శోభ, వార్డు మెంబర్లు అమృత సలీమా బేగం శ్రీనివాస్ సుమలత రూపమ్మ శేఖర్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి రవీందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ సందర్భంగా "ఈద్ కా తోఫా" ను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :

రంజాన్ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకం పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మరియు బహదూర్ పల్లి మసీదులల్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారు హాజరై మసీదుల ద్వారా అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఈద్ కా తోఫాలు (దుస్తులు మరియు ఇతర నిత్యావసర వస్తువులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, రంజాన్ పండుగ సోదరభావం, సహనం మరియు సేవా భావానికి ప్రతీక ,పేద మరియు అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో కొంపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ కోప్షన్ సభ్యులు షైక్ ఇబ్రహీం, పూర్ణచందర్ రావు, జయభేరి గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్, కుంట శ్రీనివాస్, మజీద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్, సభ్యులు షైక్ ఖాదీర్, సలీం, మైబలి, జహంగీర్, దస్తగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో గృహ వినియోగ ఎచ్ పి గ్యాస్ సరఫరా విధానం సక్రమంగా జరగాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని హెచ్‌పీ గ్యాస్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ల నిల్వలు, పంపిణీ విధానం, బుకింగ్ ప్రక్రియ మరియు వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సరఫరా జరుగుతున్నదా అనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. గ్యాస్ బుకింగ్ నుండి డెలివరీ వరకు నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ సెంటర్‌లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయా అనే అంశాలను కూడా పరిశీలించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని, ఎలాంటి అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ పరిశీలనలో డి ఎం సి ఎస్ మురళి కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్, సంబంధిత శాఖ అధికారులు మరియు గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.




# ఒక వైపు తురుకచెరువులోకి డ్రైనేజీ ప్రవాహం





- మరోవైపుగా మోటార్లతో చెరువులోని నీటిని బయటికి పంపిస్తున్న అధికారులు

నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :

చదివేస్తే ఉన్న మతి పోయిందంట అట్లా ఉంది మన ఇంజనీరింగ్ అధికారుల పనితీరు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి పదవీకాలంలో తురకచెరువు సమీప కాలనీయులైన ఆర్జీకే సాయి నగర్ ,రామ్ కి బ్యాక్ సైడ్ వర్షం నీరు తురకచెరువులో కలవడానికి అని ఏర్పాటుచేసిన పైప్ లైన్స్, కల్వర్టు ఆయా కాలనీల డ్రైనేజీ అంతా తుర్క చెరువులోకి రావడానికి ఏర్పాటు చేసినట్టుగా ఉంది.

దాదాపు 2018 వరకు తుర్క చెరువులో ఎలాంటి డ్రైనేజీ అనేది కలవకపోవడం ద్వారా చెరువు లో స్థానిక ముదిరాజ్ కులస్తులు చేపల పెంపకం చేపట్టేవారు అనిఎప్పుడైతే నిజాంపేట గ్రామపంచాయతీ నుండి కార్పొరేషన్ గా అవతరించిందో అప్పటి పాలకమండలి ముందు చూపు లేకపోవడం, టెండర్స్ ద్వారా వచ్చే డబ్బులకు కక్కుర్తి పడుతూ ఇంజనీరింగ్ అధికారుల పనితీరు వల్ల సమీప కాలనీల నుండి డ్రైనేజీ మొత్తం తురక చెరువులో కలవడం ద్వారా గుర్రపు డెక్క పేరుకుపోయి ఒకవైపు దోమల సమస్యతో పాటుగా చెరువులో డ్రైనేజీ కలవడం ద్వారా దుర్వాసన తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎన్నిసార్లు స్థానిక కమిషనర్ గారికి వినతి పత్రాలు సమర్పించిన చర్యలు మాత్రం శూన్యం అని అప్పటి బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు కేవలం దుర్గ చెరువులోని గుర్రపు డెక్కన్ తొలగించడానికి టెండర్ల ద్వారా కోట్ల రూపాయలు దండుకున్నారని వారికి తురకచెరువు అక్షయపాత్రలాగా దొరికిందని కానీ ప్రస్తుతం హైడ్రా ద్వారా తురకచెరువు సుందరీకరణ లో భాగంగా ఒకవైపు తురక చెరువులో ఉన్న నీటిని బయటికి మోటార్ పంపుల ద్వారా బయటికి పంపిస్తూ ఉంటే మరొకవైపు సాయి నగర్ రాజీవ్ గృహకల్ప, మరియు మై టాస్క్ నుండి వచ్చే డ్రైనేజీ మాత్రం చెరువులోకి వరద ప్రవాహం లాగా వచ్చి చేరుతుంది అనిముందుగా బయటి నుండి వచ్చే డ్రైనేజీ చెరువులు కలవకుండా చూడవలసిన అధికారులు దాన్ని యధాతథంగా వదిలేసి మోటార్ల ద్వారా చెరువులో ఉన్న నీళ్లను మాత్రం పంపే మహా ప్రయత్నం చేస్తున్న అధికారుల తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మొన్నటికి మొన్న కూడా ఇంజనీరింగ్ అధికారులకి ఈ విషయం తెలియజేసినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ముందుగా చెరువులోకి వివిధ కాలనీల ద్వారా వచ్చే డ్రైనేజీ ప్రవాహాన్ని మళ్ళించడం ద్వారా దోమల సమస్య, గుర్రపు డెక్క సమస్యతో పాటుగా చెరువు సుందరీకరణ పనులు కూడా త్వరగా పూర్తవుతాయని ఆ విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ అధికారులకు సూచించారు.

# జిల్లాలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా సన్న బియ్యం లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా చూడాలి

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం స్థానిక పట్టణం లో గల చౌక ధరల పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాప్‌లో బియ్యం, చక్కెర, తదితర అవసరమైన సరుకుల నిల్వలను పరిశీలించారు. అలాగే సరుకులు లబ్ధిదారులకు సమయానికి అందుతున్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వేఇంగ్ మిషన్ లో కొలతలు పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత స్టాక్ వచ్చింది, ఎంత వరకు పంపిణి జరిగింది, ఇంకా ఎంత మిగిలి ఉంది అని పూర్తి వివరాలు డీలర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. సరుకుల బరువు, విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ,డి.ఎం.సి.ఎస్ మురళి కృష్ణ, డి.ఎస్.ఓ. సుదర్శన్,సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందించాలి

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారము వికారాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం/ఎస్ గుల్షన్ బ్రదర్స్ మరియు ఎం/ఎస్ శ్రీ లక్ష్మీ నారాయణ ఏజెన్సీస్ ఎరువుల దుకాణాలను సందర్శించి అక్కడ ఎరువుల విక్రయ విధానం, నిల్వలు మరియు రికార్డులను పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న యూరియా, డి.ఏ.పీ, పొటాష్ తదితర ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయిస్తున్నారా, సరైన బిల్లులు ఇస్తున్నారా అనే విషయాలను తనిఖీ చేశారు. దుకాణదారులు స్టాక్ రిజిస్టర్, విక్రయాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులను సరఫరా చేయాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు సరిపడా నిల్వ ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.. ఈ తనిఖీలో భాగంగా ఎరువుల విక్రయం ఈ-పాస్ యంత్రం ద్వారా జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్, ఎరువుల బుకింగ్ యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంబంధిత రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. దుకాణాల్లో ఉన్న ఎరువుల వాస్తవ నిల్వలను (గ్రౌండ్ బ్యాలెన్స్) కూడా పరిశీలించి రికార్డులతో సరిపోల్చి తనిఖీ చేశారు. అదేవిధంగా పురుగుమందుల విక్రయానికి సంబంధించిన లైసెన్సులు మరియు ప్రిన్సిపల్ సర్టిఫికేట్లను కూడా పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు మరియు పురుగువ ందులు విక్రయించాలని, ప్రతి విక్రయాన్ని తప్పనిసరిగా ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయాలని దుకాణదారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్ల వ్యవసాయ అధికారి రాజా రత్నం, రెగ్యులర్ ఎ డి ఎ సందీప్ కుమార్ , ఎం ఎ ఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాంధీనగర్ లోని (రాయల్ ప్యాలెస్ లో ) శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ వేడుకల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు భేధాలు మరచి, ప్రేమను పంచి సోదరభావాన్ని పెంపొందించిమత సామరస్యం, ఐక్యత, ఆనందాన్నిఆధ్యాత్మికను అందించే పవిత్ర మాసంలోజరిగే ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరలతో కలిసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిధంగా జగద్గిరిగుట్ట లోని ( శ్రీనివాస్ నగర్ లో) సయ్యద్ రషీద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో సైతం మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేసి ఉపవాస దీక్ష విరమణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు, నక్క ప్రభాకర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి వార్షిక పరీక్షలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 దీచీూూ (144) అమలు.. జిరాక్స్ సెంటర్లు, మొబైల్ ఫోన్లపై నిషేధం.

- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లాలో ఈ నెల 14వ తేదీ నుండి వచ్చే నెల 16 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసిందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 65 పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, పరీక్షా సమయమైన ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు సెక్షన్ 163 దీచీూూ (గతంలో 144 సెక్షన్) అమలులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడడం పూర్తిగా నిషేధమని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ షాపులను పరీక్షా సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. అదేవిధంగా, విద్యార్థులు ఎలక్ట్రానిక్ వాచీలు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావద్దని, పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లు మరియు పోలీస్ సిబ్బంది సైతం మొబైల్ ఫోన్లు వినియోగించరాదని ఎస్పీ కఠిన ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తగిన బందోబస్తు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పరీక్షల క్రమశిక్షణను కాపాడటంలో విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.



# శ్రీ సాయి దంత వైద్యశాల బృందం

**- దంత వైద్యశాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి**

**గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేష్**

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

లింగంపల్లి గ్రామంలో శ్రీ సాయి వైద్యశాల శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ పంటి సమస్యలకు సంబంధించి ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ వడ్ల శోభా పరమేష్ అన్నారు. అదేవిధంగా గ్రామంలో యువకులు తెలిసి తెలియజేలో గుట్కాలకు బానిసలై పంటి సమస్యలు తెచ్చుకుంటున్నారని అదేవిధంగా గుట్కా తినడం వల్ల క్యాన్సర్ వంటి రోగాలు రావడంతో చాలా ఇబ్బందులకు గురవుతారని అన్నారు అదేవిధంగా పంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరు శ్రీ సాయి డెంటల్ వైద్య డాక్టర్ సుజన్ వివేక్ తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు డాక్టర్ కావ్య డాక్టర్ ప్రశాంత్ డాక్టర్ గణేష్ డాక్టర్ సౌమ్య పిఆర్ఓ రవీందర్ గౌడ్ గ్రామ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్ వార్డు సభ్యులు పాండురంగం గౌతమ్ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో మీడియా పాత్ర కీలకం

**- కూకట్పల్లి జోన్ డీసీపీ రితిరాజ్**

**- టిడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరించిన**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీను శుక్రవారం కూకట్పల్లి జోన్ డీసీపీ రితిరాజ్ (ఐపీఎస్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సేవలను ప్రశంసించిన డీసీపీ రితిరాజ్, సమాజంలో మీడియా, పత్రికల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ప్రజలకు సమాచారం అందిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు దామెర జగదీశ్వర్ గుప్త, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జెమిని నాగరాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పి. శంకర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్ బిఎస్, ప్రధాన కార్యదర్శి అంగూరు గోవిందరావు, ప్రచార కార్యదర్శి సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షులు మంజుల రెడ్డి, ఎం. సుస్మిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేద ముస్లింలు ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలి

**- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూరు, మార్చి 13 నీలగిరి వార్త :**

పేద ముస్లింలు ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు మండల కార్యాలయంలో రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్ (తోఫా) లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపేద, మధ్యతరగతి ముస్లిం కుటుంబాలు ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ రంజాన్ తోఫాను అందిస్తుందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1250 పైచిలుకు తోఫాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రంజాన్ పండగ సందర్భంగా ఈ నెల 16 సోమవారం తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందుకు అందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.



# దామెరలో సిసి రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభం

**నాంపల్లి నీలగిరి వార్త మార్చి 13,**

మండలంలోని దామెరలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విభాగం నిధుల నుంచి సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆమె కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ జిల్లా శోభ సహదేవ్ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాటగోని శంకర్ వార్డు సభ్యులు పూదరి సైదులు కడారి పెద్దులు పంచాయతీ కార్యదర్శి ఏ శ్రీనివాస్ రెడ్డి, డీలరు పానుగంటి శీను పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పేదోడిని దోచుకోవద్దు.. ప్రాణాలతో చెలగాటం వద్దు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- అనవసర పరీక్షలతో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు.**

**- ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా రక్తదాన శిబిరం**

**- సేవాభావంతో వైద్యం అందించాలి...వైద్యులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచన**

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

పేద ప్రజలను దోచుకోవద్దని, రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లకు సూచించారు. షాద్‌నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్‌లో బుగ్గారెడ్డి ఆసుపత్రి, తెలంగాణ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆసుపత్రుల నిర్వాహకులు, వైద్యులు తమ ఆశలను తగ్గించుకొని సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో వైద్యం అందించాలని సూచించారు. కొంతమంది ల్యాబ్ టెక్నీషియన్లు ఇచ్చే తప్పుడు రిపోర్టుల వల్ల రోగులకు ప్రాణాపాయం ఏర్పడే పరిస్థితులు వస్తున్నాయని, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యులను రోగులు రెండో దేవుడిగా భావిస్తారని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవాభావంతో పనిచేయాలని అన్నారు. కొన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో మరణించిన తర్వాత కూడా రోగి బ్రతికే ఉన్నాడని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలు జరుగుతున్నాయని, అలాంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. కష్టపడి చదివిన వైద్యులు సమాజానికి ఉపయోగపడేలా సేవలు అందించాలని సూచించారు. డాక్టర్ అనురాగ్ రెడ్డి తాత బుగ్గారెడ్డి పేరుతో నడుస్తున్న ఆసుపత్రి సమాజానికి ఉపయోగపడేలా పనిచేయాలని అన్నారు.

**తప్పుడు రిపోర్టులు ఇవ్వొద్దు. డాక్టర్ విజయలక్ష్మి**

ల్యాబ్ టెక్నీషియన్లపై ఎంతో బాధ్యత ఉంటుందని డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. కొంతమంది అనుభవలేమితో తప్పుడు రిపోర్టులు ఇవ్వడం వల్ల రోగులకు తప్పుడు చికిత్స అందే ప్రమాదం ఉంటుందని, దీనివల్ల ప్రాణాపాయం కూడా ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ల్యాబ్ టెక్నీషియన్లు మరింత జాగ్రత్తగా పనిచేయాలని సూచించారు.

**ప్రాణాలతో చెలగాటం వద్దు. మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్**

ల్యాబ్ టెక్నీషియన్లు రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడకూడదని మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ అన్నారు. తప్పుడు రిపోర్టుల వల్ల ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తుతాయని, అందరూ నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అసోసియేషన్ కార్యక్రమాలకు మున్సిపాలిటీ తరపున సహకారం అందిస్తామని తెలిపారు.

**యువసత్తా లక్ష్మణ్ సేవలకు ఎమ్మెల్యే ప్రశంసలు**

రక్తదానం చేస్తూ ప్రాణాలను కాపాడే



యువసత్తా లక్ష్మణ్ సేవలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. స్వార్థం లేకుండా సమాజం కోసం పనిచేస్తున్న లక్ష్మణ్ వంటి యువకులు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. అలాగే రెడ్‌క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్, పోలీసు శాఖ, జర్నలిస్టులు అందిస్తున్న సేవలను కూడా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, కృష్ణారెడ్డి, కౌన్సిలర్ మురళీమోహన్, డాక్టర్ అనురాగ్ రెడ్డి, యువసత్తా లక్ష్మణ్, టిడిపి జిల్లా అధ్యక్షుడు అరవింద్, షాద్‌నగర్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అమరేందర్ సురేష్, నవీన్ చారి, పండు నాయక్, లాలు నాయక్, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు

**- వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు-**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వెల్లడి.**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ లకు ఎలాంటి కొరతలేదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. శుక్రవారం అయన అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు, పౌరసరఫరాల అధికారులతో ఎల్పిజి గ్యాస్ సరఫరాపై సమావేశం నిర్వహించారు. గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సరఫరా లో ఏలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లాల్ 4, 15, 509 డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయని ప్రస్తుతం జిల్లాలో 17, 647 డొమెస్టిక్ సిలిండర్లు,న552 కమర్షియల్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, గ్యాస్ బుక్ చేసుకున్న రెండు మూడు రోజుల్లోనే వినియోగదారులకు సకాలంలో డెలివరీ చేయడం జరుగుతుందని వివరించారు. కమర్షియల్ సరఫరాలో ఏర్పడిన కొరతను అధిగమించేందుకు ఉపశమనం వైపు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ను ఎవరైనా కమర్షియల్ గా వాడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరతలేనందున ప్రజలు ఆందోళనకు గురై అనవసరంగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని కోరారు. సీనియారిటీ ప్రకారం ఏజెన్సీలు గ్యాస్ ను సరఫరా చేయడం జరుగుతున్నదని ఆయన స్పష్టం



చేశారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సరిపోయినంతగా ఉందని కలెక్టర్ మరోసారి చెప్పారు. గ్యాస్ బుకింగ్ కు సంబంధించి సర్వర్ సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై కూడా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ విషయమై సంబంధిత గ్యాస్ ఏజెన్సీ లతో మాట్లాడడం జరిగిందని, త్వరలోనే సర్వర్ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎవరైనా ఏజెన్సీ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా పౌర సరఫరా అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై రాము, తదితరులు పాల్గొన్నారు.

# సుధా బ్యాంక్ పనితీరుకు ఫైవ్ స్టార్ రేటింగ్ తార్కాణం

**- ఐఏఎస్ ట్రైని ఆకెళ్ల రాఘవేంద్ర**

**- సుధా బ్యాంక్ పనితీరు తెలంగాణ రాష్టానికి గర్వకారణం ఆకెళ్ల రాఘవేంద్ర**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సుధా బ్యాంక్ 52వ సర్వసభ్య సమావేశం స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్ లో వాటాదారుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశం లో భాగంగా అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ సుధా బ్యాంకు కి ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కార ప్రధానం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోటివేషనల్ ట్రైనర్ ఆకెళ్ళ రాఘవేంద్ర మాట్లాడుతూ సుధా బ్యాంక్ సాధించిన ఈ ఘనత సూర్యాపేట జిల్లా కే కాదు యావత్తు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని చెప్పారు. అద్భుతమైన పనితీరుకు క్రమశిక్షణకు ప్రామాణికంగా ఫైవ్ స్టార్ రేటింగ్ ఇచ్చారని బ్యాంకుతో అనుబంధం కలిగిన ప్రతి ఒక్కరూ గర్వపడే పర్వదినం ఇది అని ఆయన చెప్పారు. సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ నిర్వహణలో ప్రతి సంవత్సరము ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ సుధా బ్యాంక్ అగ్రశ్రేణి బ్యాంకుగా ముందుకు వెళుతుందని ఆయన ఆశించారు. బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావేశానికి బ్యాంకు పాలకవర్గ సభ్యులు , బ్యాంక్ మేనేజ్మెంట్ బోర్డ్ సభ్యులు వైస్ చైర్మన్ కక్కిరేణిచంద్రశేఖర్, డైరెక్టర్ లు ఏపూరి శ్రవణ్ కుమార్ డాక్టర్ మీలా



సందీప్ ,అప్పం శ్రీనివాస్ , తోట శ్యాం ప్రసాద్, డాక్టర్ మిన్న విజయలక్ష్మి, అనంతుల శారద, బాణావత్ సుజాత, స్వామి వెంకటేశ్వర్లు ఇరుకుల్లా చెన్నకేశవ రావు వెంపటి వెంకటరమణ, రింగు లక్ష్మీనారాయణ, భువనగిరి భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాటాదారుల పక్షాన గండూరి శంకర్, పెద్దిరెడ్డి రాజా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సహకార శాఖ డిప్యూటీ రిజిస్టర్ శ్రీమతి ఇందిరా పర్యవేక్షణ చేశారు.

# ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గా మిరుదొడ్డి శ్యామ్ సుందర్ ని అత్యదిక మెజారిటీతో గెలిపించాలి

**- మీలా వంశి ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో మద్దతు పలికిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణం లోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు శుక్రవారం సాయంత్రం ఆర్యవైశ్య యువజన సంఘం మాజీ అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మీలా వంశీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ అధ్యక్షులుగా పోటీ చేస్తున్న మిరుదొడ్డి శ్యామ్ సుందర్ కు మద్దతుగా జరిగిన సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ అమరావది లక్ష్మి నారాయణ గత 12 సంవత్సరాల నుంచి ఎన్నికలు లేకుండా తానే చైర్మన్ గా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతిస్తున్నారని అన్నారు. రాష్ట్ర మహాసభకు ఎన్నికలు నిర్వహించాలని మిరుదొడ్డి శ్యామ్ సుందర్ పోరాటం చేసి ఎన్నికలు తీసుకుని రావడం జరిగిందని అన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందరూమిరుదొడ్డి శ్యాంసుందర్ కు అత్యదికంగా ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శ్యామ్ సుందర్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఆర్యవైశ్య భవన్ నిర్మాణం చేయడంతో పాటు, కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. శ్రీశైలం ఆర్య సత్రం చైర్మన్ గా వ్యవహరించారని, అనేక సేవా కార్యక్రమాలు చేశారని వారు తెలిపారు. ఆర్యవైశ్యులలో రాజకీయ చైతన్యం కావాలి అని, మార్పు కోరుకునే వారందరూ కూడా శ్యామ్ సుందర్ కు మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మీలా మహదేవ్, కక్కిరేణి చంద్రశేఖర్,



బ్రాహ్మండ్లపల్లి మురళిధర్, బొమ్మిడి లక్ష్మి నారాయణ, సింగిరికొండ రవీందర్, గొండ్రాల అశోక్, కర్నాటి రవి లు పాల్గొన్నారు. సూర్యాపేట ఆర్యవైశ్య నాయకులు కలకోట లక్ష్మయ్య, రాచకొండ శ్రీనివాస్, వెంపటి శబరినాథ్, చల్లా లక్ష్మయ్య, యామా సంతోష్, మంచాల శ్రీనివాస్, బెలిదె శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, మిర్యాల వెంకటేశ్వర్లు, వా సా లక్ష్మి నారాయణ మరియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఉమ్మడి మహబూబ్ నగర్ నాయకులు చంద్ర కుమార్, సురేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# ప్రతి నిర్ణయం ప్రజల ప్రయోజనం కోసం...!

- ప్రతి అడుగు దేవరకొండ అభివృద్ధి కోసం...!!

-,నేనావత్ బాలు నాయక్

చందంపేట దేవరకొండ నీలగిరి వార్త

చందంపేట మండలంలోని మూర్పు నూతల, బండమీది తండాలో ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ మూర్పునుంతల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.అనంతరం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.చందంపేట మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో 85.50 లక్షల రూపాయల వ్యయంతో పీఎం శ్రీ నిర్మించిన అదనపు తరగతి గదులు మరియు సైన్స్ ప్రయోగశాల & మరమ్మత్తుల పనులకు ప్రారంభించడం చేయడం జరిగింది.మానవత్ తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం గ్రామ మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.

గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని అన్నారు.

ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు ఉండేలా సీసీ రోడ్లు నిర్మించడం ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు..

అలాగే గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

గ్రామపంచాయతీ భవనం ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, మానవత్ తండాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

కుల,మత,పేద, ధనిక భేదాలు లేని సమానత్వ భావన చిన్ననాటి నుంచే పిల్లల్లో పెంపొందాలన్న లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక్కోటి రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నాం.

ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద ప్రజల సొంత కలలను నెరవేరుస్తునందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.

ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులు ప్రజా ప్రభుత్వం పై చూపిస్తున్న ఆదరణకు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడిగా చాలా గర్వ పడుతున్నాను అని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన దగ్గర నుంచి నేటి వరకు సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక పథకాలు పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజా









పాలన అందిస్తుంది అని అన్నారు.

మహిళా ఉన్నతే తెలంగాణ ప్రగతి అనే నినాదంతో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తున్నది. మహిళల ఆర్థిక సాధికారత, సంక్షేమం, సామాజిక చేయూత, భద్రత, ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ, ఆరోగ్య పరిరక్షణ కల్పిస్తూ అతివలకు అడుగడుగునా అండగా నిలుస్తున్నది.

భవిష్యత్తు తెలంగాణకు బలమైన మానవ వనరులే పునాది.

అందుకే ఉచిత విద్య, ఉచిత వైద్యం.

ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, అధికరులు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న కోతి సంపత్ రెడ్డి

- కార్యక్రమంలో పలువురు నేతలు.

నీలగిరి వార్త,హుజూర్ నగర్

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నాడు హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి.సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని సీతారాంనగర్ 25వ,వార్డుకు చెందిన బుడిగ సావిత్రమ్మ గత 20 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక 25వ,వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి శుక్రవారం హాస్పిటల్ వైద్య ఖర్చుల నిమిత్తం 5,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు కోతి సంపత్ రెడ్డి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, 25వ,వార్డు బూత్ కమిటీ సభ్యుడు యాల్లావుల వీరయ్య,ఓర్స్ వెంకన్న,తోట ఉపేందర్,పిల్లి.శివ శంకర్,ములకలపల్లి శ్రీను,శీలం సైదులు,కొత్తపల్లి శ్రీను,గుంజ గౌతమ్,గణపవరపు సైదులు,వెన్నం, నరసింహారావు,మాదాసు శశి తదితరులు పాల్గొన్నారు.



## గాలికుంట వ్యాధికి ఉచిత టీకాలు

దేవరకొండ నీలగిరి వార్త

పశువుల్లో గాలి కుంట వ్యాధి నివారణ కోసం ఉచితంగా టీకాలు వేయడం జరుగుతుందని జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ జీవీ రమేష్ అన్నారు. మండలంలోని తెలుగుపల్లి గ్రామంలో సామూహిక గాలికుంట వ్యాధికి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పశువులు గొర్రెలకు వ్యాక్సిన్లు వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశీయంగా ప్రస్తుతం వ్యాధుల బారిన పడకుండా ఉండడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో భారతీయ పాడి ఉత్పత్తులు మాంసం ఎగుమతుల కు మంచి విలువ ఆదరణ పొందేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 8 విడతలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు డాక్టర్ నాగయ్య, డాక్టర్ శ్రీజ, వెటర్నరీ అసిస్టెంట్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్ తండాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే బాలునాయక్ ను శాలువాతో ఘనంగా సన్మానించిన సర్పంచ్ కవిత హరిలాల్

చందంపేట దేవరకొండ నీలగిరి వార్త

చందంపేట మండలంలోని మానవత్ తండాలో గ్రామ పంచాయతీ భవనం తో పాటు వివో భవనాలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శనివారం సర్పంచ్ కవిత హరిలాల్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన గ్రామ సభలో గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. విద్యుత్తు సమస్యలు మంచినీటి సమస్యను పరిష్కరించడం కోసం వెంటనే తన నిధుల నుండి 3 లక్షల రూపాయలు విడుదల చేస్తానని మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. 24 గంటల విద్యుత్తు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు అనంతరం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా తాను కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్ సైతం గ్రామ అభివృద్ధి గురించి తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా కార్యచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవిత హరిలాల్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు సెక్రెటరీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## ముర్పునుంతల గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

చందంపేట దేవరకొండ నీలగిరి వార్త

చందంపేట మండలంలోని ముర్పునుంతల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచ్ మన్మథ రెడ్డి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్లు మంచినీరు విద్యుత్తు సౌకర్యంతో పాటు వివో భవనాలను నిర్మిస్తూ గ్రామపంచాయతీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ మౌలిక సదుపాయాలను ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో చేపడుతానని తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పారిశుద్ధ పనులను చేపట్టడం కోసం 99 రోజుల ప్రణాళికను ప్రభుత్వం అమలు చేసి గ్రామాలను స్వచ్ఛ గ్రామ లోగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## పది పరీక్షలకు పూర్తయిన ఏర్పాట్లు

- నేటినుండి ఏప్రిల్ 13 వరకు నిర్వహణ

- ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: మార్చి 13



మునగాల: ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు నేటి నుండి ఏప్రిల్ 13 వరకు నిర్వహిస్తుండగా పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు, శుక్రవారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరీక్షలను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు,ఎండలు ముదురుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు, కేంద్రాల్లో ఫ్యాన్ లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. మండలంలో 11 జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు,01 కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమపాఠశాల, ఆకుపాముల లోని మహాత్మ జ్యోతిరావు పూలే బిసి బాలికలపాఠశాలతో పాటు మునగాల ఆదర్శ పాఠశాల, ప్రైవేటు పాఠశాలలు న్యూప్రజ్ఞ హై స్కూల్ ,ట్రినిటీ హైస్కూల్, మాంటిసోరి హై స్కూల్, సెయింట్ ఆన్స్ హై స్కూల్, కు చెందిన విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు, కాగా మొదటి సెంటర్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో109 మంది, రెండవ సెంటర్ ఆదర్శ పాఠశాలలో240 మంది విద్యార్థులు మొత్తం 349 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లుగా తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇరువురు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇరువురు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్,19 మంది ఇన్విజిలేటర్లు విధుల్లో పాల్గొంటున్నట్లుగా తెలిపారు. పరీక్షా సమయం ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు కాగా విద్యార్థులందరూ ఉదయం గంటల 8:30 నిమిషాల వరకు పరీక్షా సెంటర్ కు చేరుకోవాల్సిందిగా సూచించారు ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలకు రాయడానికి సర్వం సిద్ధం చేసినట్లుగా ఎంఈఓ తెలిపారు.... విద్యార్థులు ఎటువంటి మాస్ కాఫింగుకు పాల్పడుద్దని సూచించారు...

## లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వీధి విక్రయదారులకు గొడుగులను శనివారం పంపిణీ చేశారు. లయన్ ఏదుళ్ళ అంజిరెడ్డి ఆర్థిక సహాయంతో బస్టాండ్ వద్ద చర్మ కార్మికునికి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కూరగాయలు అమ్ముకుంటున్నటువంటి మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఇడం రాములు మాట్లాడుతూ వేసవికాలం ఎండ వేడిని తట్టుకోవడం కోసం వీధి విక్రయదారులకు అందించామని తెలిపారు .ఈ కార్యక్రమంలో కోశాధికారి చిలుకూరు వెంకటేశ్వర్లు, లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్,డాక్టర్ పి జె శ్యామ్ సన్, చేపూరు భీష్మాచారి, శ్రీరామోజు శ్రీనివాస చారి, అంజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన ఐసిడిఎస్ అధికారులు

దేవరకొండ నీలగిరి వార్త

మహిళాబివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ తరుపున డి డబ్ల్యు ఓ నల్గొండ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమము నల్లగొండలో ఘనంగా నిర్వహించారు. ఇటీవల దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైనటువంటి పున్న శైలజ వెంకటేశ్వర్ల ను కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. అవార్డును అందుకున్న దేవరకొండ మునిసిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం అభివృద్ధి తో పాటు బాలికల సంక్షేమం కోసం ఐసిడిఎస్ పనిచేస్తుందని ఐసిడిఎస్ లో మహిళలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. మండలి అధ్యక్షురాలు సంధ్యారెడ్డి ని సత్కరించడం జరిగింది.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఈనెల 15న జరిగేప్రజానాట్య మండలి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

సిపిఎం పార్టీ జిల్లాకమిటీ సభ్యులు కామ్రేడ్ బచ్చలకూర స్వరాజ్యం

- ప్రజానాట్యమండలి ఏర్పడి నేటికీ 82 సంవత్సరాలు

పజానాట్యమండలి వేలాదిమంది కళాకారులను తయారుచేసిన కలల నిది

. - ప్రజానాట్యమండలి జిల్లాఅధ్యక్షులు బచ్చలకూర రాంబాబు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 13**

మునగాల :– కళకళకోసం కాదు! కళప్రజల కోసం!!కళప్రగతికోసం అనే నీ నాదశీ తో ముందుకు సాగుతున్న ప్రజానాట్య మండలి సూర్యాపేట జిల్లా 3వ మహా సభలను జయప్రదం చేయాలనిప్రజానాట్య మండలి జిల్లాఅధ్యక్షులు బచ్చలకూర రాంబాబు, సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,అన్నారు. శుక్రవారం నేలమర్రి గ్రామంలో ప్రజానాట్య మండలి సూర్యాపేట జిల్లా 3వ మహా సభల ను జయప్రదం చేయాలనీ కరపత్రం విడుదల చేయటం జరిగింది. ఈసందర్బంగావారు మాట్లాడుతూ ప్రజానాట్యమండలి ఏర్పడి నేటికి 82సం,,రాలుఅయింది. ప్రజానాట్య మండలి వేలాది మంది కళాకారులను కదిలించి అక్షర సాంస్కృతిక ఉద్యమం నడిపింది. సారా వ్యతిరేక ఉద్యమంలో ఆట,పాట, వీదినాటకాల ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యశీ చేసింది. మూఢనమ్మకాలు,సామాజిక అంశాలపైన, కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వలు అవాలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా ఉద్యమం లో మమేకమైయి ఆట,పాటల, పల్లె సుద్దులు, వీది నాటకాల తో ప్రజానాట్య మండలి కార్యక్రమలు నిర్వహిస్తు ఈ తరుణంలో ప్రజా నాట్యమండలి సూర్యాపేట జిల్లా 3వ మహాసభలు ఈనెల 15న జరుగు మహాసభలను జయప్రదం చేయాలని కోరినారు. ఈకార్యక్రమంలో బచ్చలకూర ప్రసాద్, సుధాకర్, వెంకటేశ్వర్లు, రాములు,సాయిలు,ఉమా, మహేశ్వరి, సాంసన్, విష్ణు, జెస్సికా, నరేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# గట్టుప్పల్ లో ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి

**గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, మార్చి 13 :**

తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు టేకుమట్ల శ్రీరాములు ఆధ్వర్యంలో కుమ్మరులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ వివిధ భాషల్లో ఉన్న రామాయణాన్ని మొట్టమొదటిసారిగా తెలుగులో రచించి అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చిందని,మొల్లమాంబ అందించిన సాహితి సేవలను వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని కుమ్మరులంతా విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయంగా ఎదిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలువేరు శంకరయ్య, చిలువేరు ప్రదీప్, చిలువేరు ప్రవీణ్ ,చిలువేరు ప్రశాంత్,టేకుమట్ల రాజు ,బొడ్డుపల్లి యాదయ్య, చిలువేరు దుర్గయ్య, ఏరుకొండ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

- ఉత్తమ హెల్పర్ అవార్డు అందుకున్న ఆసియా బేగం

**దేవరకొండ నీలగిరి వార్త**

నలగొండ జిల్లా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం నల్లగొండలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ టీచర్లను ఉత్తమ హెల్పర్లను సన్మానించగా దేవరకొండ పట్టణంలోని 11వ వార్డుఏ డబ్ల్యూ సి హెల్పర్ ఆసియా బేగం నుఉత్తమ హెల్పేర్గా గుర్తించి అవార్డును అందించి శాలువతో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ దేవరకొండ సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారుల పట్ల తల్లిదండ్రుల పట్ల గర్భిణీలు బాలింతలు, కిశోర బాలికల పట్ల ఆయమ్మ చూపిస్తున్న శ్రద్ధ శక్తులను గుర్తించి అవార్డును అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దేవరకొండ సూపర్వైజర్ మునిని విజయలక్ష్మి సైతం హెల్పర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అమూల్యమైనవి







- మునగాల లో 500 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్

- స్వర్ణభారతి ట్రస్ట్ వైద్య సేవలు మండలకేంద్రంలో నిర్వహించిన“ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ కృషి అభినందనీయం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 13**

మునగాల:–యశోద హాస్పిటల్ మలక్ పేట హైదరాబాద్ సయుక్త నిర్వ హణలో. చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ ప్రధానకార్య దర్శిస్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ కోదాడ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్య బాబు గారు రిబ్బన్ కత్తి రించి ప్రారం భించారు.వ్ర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ ఆధ్వర్యంలో, మునగాల గ్రామంలో యశోదహాస్పిటల్ మలక్ పేట్ సోజన్యం తో నిర్వహించటం అభినందనీయం అని కోదాడ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ మెగా ఆరోగ్య శిబిరం నిర్వాహకులు,కి అభినందనలు తెలిపారు, పేద ప్రజలకి ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించటం, తద్వారా వాడవలసిన మందులు వైద్యులు సూచించారు, విశిష్ట అతిధిగా పెద్దలు పైడిమర్రి సత్యబాబు పాల్గొన్నారు, సాయి గాయత్రి విద్యాలయ మునగాల ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రజలకు ఈక్యాంపు ద్వారా 500 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి షుగర్, బి.పి. ఈ.సీ.జీ. 2 డి, ఈ.సీ.హెచ్.ఓ. థైరాయిడ్,ఎముకల, పలు రకాల టెస్టులను నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, యధా సుధాకర్,వంకాయల స్వాతి, ట్రస్ట్ సభ్యులు హైమావతి, శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు బొగ్గారపు రామ్మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి వార్డు సభ్యులువారధులు కావాలి

- ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

- మండలంలో మొదటి విడత ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ

**మునగాల: ప్రతినిధి నీలగిరి వార్త: మార్చి 13:**





మునగాల:వార్డుసభ్యులు గ్రామాల అభివృద్ధికి వారధులు కావాలని, గ్రామస్వ రాజ్య స్థాపనలో వారి పాత్ర అత్యంత కీలకమని, నూతనంగా ఎన్నికైన ప్రతి సభ్యుడు పంచాయతీరాజ్ చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని 9.03.2026 నుండి 13.03.2026, వరకు మొదటి విడత 11 గ్రామాలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ అన్నారు, మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులకు ఏర్పాటు చేసిన 5 రోజుల శిక్షణ ముగింపు సందర్భంగా శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ పరిధిలో వార్డు సభ్యుల హక్కులు, బాధ్యతలు విధులను వివరిస్తూ పల్లె ప్రగతి పనులలో సభ్యులు భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి వార్డుసభ్యుడు తన పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా కృషి చెయ్యాలనితెలిపారు, ఎంపీఓ డి నరేష్ మాట్లాడుతూ వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకమైన బాధ్యతలు కట్టబెట్టిందన్నారు వార్డుల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామసభల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్లు,లు అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు మెంబర్లకు ధృవీకరణ పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు,వార్డు మెంబర్లు,కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థినులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి

- రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**





విద్యార్థినులు కష్టపడి చదివి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని , తాము చదివిన పాఠశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మండలం ఇమాంపేట గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ మైనార్టీ బాలికల కెజివిబి విద్యాలయంలో స్ప్రెడ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంకీ ప్రొటెక్షన్ గ్రిల్స్ ను తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థినుల భద్రతను దృష్టిలో పెట్టుకొని, స్ప్రెడ్ ఇంటర్నేషనల్ సంస్థ చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి సహకారంతో సుమారు 1,20,000/– వ్యయంతో ఈ మంకీ ప్రొటెక్షన్ గ్రిల్స్ నిర్మించారు. పాఠశాలలో కోతుల సమస్య వల్ల విద్యార్థినులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ గ్రిల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రమేష్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల భద్రత మరియు విద్యాభివృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని రమేష్ రెడ్డి పేర్కొన్నారు. టెన్త్ పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు (ప్యాడ్స్, పెన్స్) పంపిణీ చేశారు. ఈ కిట్లను రమేష్ రెడ్డి స్వయంగా విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ , ఎం ఇవాశేషగాని శ్రీనివాస్ , జసిడివా పూలన్ దేవి , స్కూల్ ఇంచార్జ నారాయణమ్మ, సూర్యాపేట కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, పిల్లల రమేష్ నాయుడు, వల్దాసు దేవేందర్, సర్పంచ్ నరిగె నాగేశ్వరి, కుంచం అంజయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# చండూరు సెంటర్లో ఆస్పిరేషనల్ టాయిలెట్ ఏర్పాటు

- మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్

- పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్లు, సబ్బుల పంపిణీ

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, మార్చి 13 :**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న “ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమములో భాగంగా శు క్రవారం చండూరు పట్టణ ప్రజలకు మరియు అవసరాల నిమిత్తం ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజల సౌకర్యార్థం కొత్త అస్పిరేషనల్ టాయిలెట్ నిర్మాణా పనులను మున్సిపల్ చైర్ పర్సన్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఎం. మల్లేశం పాలకవర్గము ఆధ్వర్యంలో చేపట్టారు. అదేవిధంగా సాయిబాబా దేవాలయం దగ్గర మరియు బస్టాండ్ దగ్గర ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ప్రతి కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తున్నామని, అద్భుతమైనటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ , స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా త్వరలో బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులందరూ ఆరోగ్యంగా ఉండాలని, వారి ఆరోగ్యం కోసమే హెల్త్ క్యాంప్ ను నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమములలో వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ, ౹ాఎజ డా. రాజు, కౌన్సిల్ సభ్యులు శ్రీమతి తేలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కోన్రెడ్డి మధు, కోడి సుష్మవెంకన్న, కలిమికొండ పారిజాత, కటకం రమేష్ , వార్డు ఆఫీసర్స్ రాములు, సాయి రామ్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వీ.అరవింద్ రెడ్డి, ఆశ వర్కర్లు,ాచీవీ లు, పారిశుధ్య సిబ్బంది, బిల్ కల్లెక్టర్స్, వాటర్ మెన్స్, ఎలక్ట్రీషియన్స్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యుద్ధ నివారణ చర్యలు చేపట్టాలి ఖమ్మంలో పెన్షనర్ల ప్రదర్శన, ధర్నా

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 13:**

భారత ప్రభుత్వం యుద్ధ నివారణ చర్యలు చేపట్టి నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని డిమాండ్ చేస్తూ వందలాదిమంది పెన్షనర్లు శుక్రవారం నగరంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు ప్రపంచ శాంతి వర్ధిల్లాలి మానవహననాన్ని ఆపాలి పర్యావరణాన్ని కాపాడాలని పెన్షనర్లు ప్లకార్డులు చేతపట్టి వైరా రోడ్ లోని పెన్షనర్స్ భవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య టి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇవ్వకుండా గత రెండు సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న సమయంలో యుద్ధాన్ని ఆసరాగా చూపి నిత్యవసర వస్తువుల ధరలను పెంచడంతో రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర ప్రభుత్వం తక్షణమే యుద్ధ నివారణకు పూనుకోవాలని తద్వారా నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఏకపక్షంగా ఇరాన్ పై దాడులు నిర్వహించడంతో దాని ప్రభావం భారతదేశంలో పడుతున్నదని బడి పిల్లలు అని చూడకుండా పాఠశాలల మీద బాంబులు వేయటం న్యాయం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలు విడుదల




చేయాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచందర్రావు కార్యదర్శి టి జనార్దన్ పి జానయ్య సీనియర్ నాయకులు సి బాబురావు తో పాటు ఖమ్మం నగర శాఖ నాయకులు పి బసవరావు ఆర్ రాధాకృష్ణ దొడ్డ రమేష్ జి ఆదినారాయణ నాగేశ్వరరావు సిహెచ్ బాబు సత్యనారాయణ వెంకటపతి రాజు ఆంజనేయులు పని రాజ్ కుమార్ గోవిందు మోహన్ దాస్ వెంకటేశ్వర్లు భాస్కర్ రెడ్డి గురవయ్య సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

- రాష్ట్ర అభివృద్ధిలో డీలర్స్ పాత్ర కీలకం.
- ఫర్టిలైజర్స్ అసోసియేషన్ సన్మాన సభలో నాగుర్ల.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రైతు లకు నాణ్యమైన విత్తనాలు అందిస్తేనే డీలర్స్ ను ఎక్కువగా నమ్ముతారని, రాష్ట్రా అభివృద్ధిలో డీలర్స్ పాత్ర కీలకమని తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్,డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. వరంగల్ నుండి శివనగర్ లో గల ది వరంగల్ ఫర్టిలైజర్స్,ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్,డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు సభా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో... ఇటీవల ఎన్నికైన నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గం ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయాన్ని కొనసాగించాల్సినటువంటి బాధ్యత డీలర్ల అందరి పైన ఉందని, దీన్ని తప్పకుండా పాటించాల్సినటువంటి అవసరం ఉందన్నారు. కార్యవర్గంలో చర్చించి నిర్ణయం తీసుకున్న తర్వాత ఆ నిర్ణయాన్ని కట్టుబడి, ఆ నిర్ణయం పట్ల మనమందరం కూడా తన వంతు పాత్రను పోషించాలన్నారు. జై జవాన్ జై కిసాన్...నిజంగా మనం కూడా రైతు రాజు కావడానికి మన వంతు పాత్ర ఉందన్నారు.ఫస్ట్ మనం పాటించాల్సింది క్వాలిటీ.రైతుకు మనం వెన్ను దండగా ఉండాల్సినటువంటి బాధ్యత మన పైన ఉంది.రైతులకు అందుబాటులో ఉండి నాణ్యమైన విత్తనాలు, నాణ్యమైన పురుగు మందులు అందించాలన్నారు. క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావద్దని, నాణ్యమైనటువంటి కంపెనీ విత్తనాలను మాత్రమే రైతులకు అందించాలని మీ అందరికీ కోరుకుంటున్నానని అన్నారు. విత్తనాన్ని చెక్ చేసిన తర్వాతనే మనం రైతు కు అమ్మాలి తప్ప, మన ఏ విత్తనాన్ని గాని, ఏ పురుగుమందు గానీ ఏదైనా కూడా ట్రయాల్ చూడకుండా ప్రమోట్ చేయవద్దని విషయాన్ని తెలిపారు.రైతుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందన్న విషయాన్ని కూడా ఈ సభా సందర్భంగా గుర్తు చేశారు. మండల స్థాయి, జిల్లా స్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి వరకు కూడా కమిటీలను పటిష్టం చేయాల్సినటువంటి పరిస్థితి



ఉందని,అవన్నీ కూడా జిల్లాల వారిగా ఇంకా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని,వరంగల్ జిల్లాలో మాదిరిగా మన ఆత్మగౌరవ భవనాన్ని రాష్ట్ర స్థాయిలో కూడా తప్పకుండా భవన నిర్మాణం మీ అందరి సహకారంతోటి పూర్తి చేస్తానని అన్నారు.ఎవరైనా వచ్చినా కూడా ఒక రెస్ట్ తీసుకోవడానికి కొన్ని రూమ్స్ ఇవ్వాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించుకున్నామని, తప్పకుండా మీ అందరి యొక్క సహకారం తో బిల్డింగ్ నిర్మాణాన్ని చేసి తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామడుగు మనోహర్ మాట్లాడుతూ డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్ కు ఎటువంటి కష్టమొచ్చినా అండగా ఉండాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు కూడా పని చేయకూడదని అన్నారు.రాష్ట్ర కోశాధికారి సిద్ధి నాగరాజు మాట్లాడుతూ భవన నిర్మాణానికి కావలసినటువంటి నిధులను సేకరించి భవన నిర్మాణం త్వరలో చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొద్ది రెడ్డి నరసింహారెడ్డి,రాష్ట్ర నాయకులు సత్యనారాయణ రెడ్డి,కేదారి, పాండురంగయ్య, వివిధ జిల్లాల నాయకులు శ్రీనివాస్ లాహోటి, మాడిశెట్టి అశోక్, శేఖర్,రతన్,రాజేందర్ రెడ్డి, రమేష్, రవి, శ్రీను,అమూల్య ప్రవీణ్,సదానందం,మురళి తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులకు శ్రీకారం

- వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.
- రూ.16.10 కోట్లతో పూడిక తీత పనుల ప్రారంభశీ.
- మే 15 లోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భద్రకాళి చెరువు పూడికతీత పనులకు శ్రీకారం చుట్టినట్లు వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లు తెలిపారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భద్రకాళి సుందరీకరణ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు కలెక్టర్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్ లు టెంకాయ సమర్పించి పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భం గా శాసనసభ్యులు మాట్లాడుతూ భద్రకాళి ఆలయాన్ని జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని , వరంగల్ నగర అభివృద్ధిలో కీలకమైన భద్రకాళి చెరువు పునరుద్ధరణ చేసి మరో పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దడానికి శ్రీకారం చుట్టామని, గతంలో రూ. 9 కోట్ల అంచనా వ్యయం తో ప్రారంభించిన పూడికతీత పనులు పూర్తి స్థాయిలో జరగకపోవడంతో ప్రస్తుతం రూ.16.10 కోట్ల నిధులతో సమగ్రంగా చెరువు పూడికతీత పనులను చేపడుతున్నామని అమ్మవారి ఆశీస్సులతో ఎలాంటి అవాంతరాలు లేకుండా చెరువు పునరుద్ధరణ, మాఢ వీధుల నిర్మాణ పనులు చేపడుతున్నామని,అభివృద్ధి పనులలో ఎక్కడ రాజీ పడడం లేదని,సమష్టి నాయకత్వంతో వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. భద్రకాళి చెరువు సుందరీకరణ ప్రక్రియ లో భాగంగా ఆలయం నుంచి బండ్ వైపు గ్లాస్ వంతెన ఏర్పాటు చేసే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, దేశం



నలుమూలల నుండి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈ ప్రాంతాన్ని ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, గతంలో 70 ఏళ్ల క్రితం పూడికతీత పనులు జరిగాయని గుర్తు చేసిన ఎమ్మెల్యే భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులు ప్రస్తుత ప్రభుత్వ హయాం లో జరగడం తాను ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇట్టి పనులను మే 15 లోగా సుమారు 7 లక్షల క్యూబిక్ మీటర్ల పూడిక తీత పనులను పూర్తి చేయాలని ఆధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, మామిండ్ల రాజు, ఇరిగేషన్ ఎస్ ఈ రాంప్రసాద్, ఈ ఈ కిరణ్ కుమార్ కుడా ఈ ఈ భీమ్ రావు, ఇరిగేషన్ డి ఈ మధుసూదన్, ఏ ఈ లు వేణు గోపాల్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో ముగిసిన ఉపాధ్యాయ అభివృద్ధి కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 13 వరకు నిర్వహించిన ఉపాధ్యాయ అభివృద్ధి కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం హాజరై మాట్లాడారు. విద్యా రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ జ్ఞానాన్ని నిరంతరం విస్తరించుకోవాలని ఆయన సూచించారు. ఇలాంటి ఉపాధ్యాయ అభివృద్ధి కార్యక్రమాలు అధ్యాపకుల నైపుణ్యాలను పెంపొందించడంలో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమం అధ్యాపకులకు మంచి అనుభవాన్ని అందించిందన్నారు.ప్రొఫెసర్ సబితా జోష్ణ బి ఓ ఎస్ రసాయన శాస్త్రం ఉపాధ్యాయులు అభ్యాస దృక్పథంతో ముందుకు సాగాలని అన్నారు.ప్రొఫెసర్ సంజీవరెడ్డి రసాయన శాస్త్ర విభాగం విశ్రాంతి ఆచార్యులు మాట్లాడుతూ బోధనతో పాటు పరిశోధనపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రొఫెసర్ మల్లికార్జున్ రెడ్డి



కే యూ జి సి కోఆర్డినేటర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం బోధనలో కీలకమని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ సంతోష్ కుమార్, విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ సూపర్వైజర్ అవార్డు అందుకున్న చిట్టమ్మ

- ఉత్తమ సేవలకు అవార్డు
- అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ సిడిపిఓ చంద్రకళ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఐసిడిఎస్ సూపర్వైజర్ చిట్టమ్మ ను ఉత్తమ సూపర్వైజర్ అవార్డు వరించింది . నల్లగొండ జిల్లా శిశు సంక్షేమ శాఖ డిడబ్ల్యూ ఓ సరిత దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో దేవరకొండ మండల సూపర్వైజర్ చిట్టమ్మను ఉత్తమ సూపర్వైజర్ అవార్డు తో పాటు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా దేవరకొండ సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల తనిఖీలు, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఐసిడిఎస్ కేంద్రాలకు చేరవేయడంలో అంగన్వాడీ చిన్నారుల హాజరు శాతం, పౌష్టికాహారం పంపిణీ పట్ల మెరుగైన సేవలు అందించారని తెలిపారు. వీటితోపాటు బాలింతలు గర్భిణీలు కిశోర బాలికలు ఎప్పటికప్పుడు జిల్లాకు సమాచారాన్ని అందిస్తూ అంగన్వాడి పట్ల ప్రజలకు విశ్వాసాన్ని కల్పించడం కోసం పని చేశారని తెలిపారు. ఈ అవార్డును అందుకున్నందుకు తాను సైతం కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.




# శాస్త్రీయ ఆలోచనలతోనే ఉజ్వల భవిష్యత్తు.... రేపటి శాస్త్రవేత్తలు విద్యార్థులే........

- ఎస్. వి. విద్యా సంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వరరావు.........

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 13**

మునగాల:విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్ ఒక అద్భుతమైన వేదిక అని ఎస్వీ విద్యాసంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథంతోనే నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకట నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ప్రదర్శించిన నమూనాలు ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ గోవర్ధన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నాంచారయ్య,కన్నయ్య రాయుడు,రవీందర్ నాయక్, వెంకన్న,ఆంజనేయులు,దుర్గా ప్రసాద్ వెంకట్,వెంకట రెడ్డి,శాంత కుమారి, రాజేశ్వరి, జ్యోత్స్న సందీప్, కిరణ్మయి, కావ్య, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో స్వపరిపాలన దినోత్సవం

- చిన్నారులను ముస్తాబు చేసి అంగన్వాడికి కేంద్రానికి పంపించిన తల్లిదండ్రులు
- ఆట పాటల తో తరగతి గదిలో పాఠాలు వల్లించిన చిన్నారులు
- అంగన్వాడి టీచర్ ను అభినందించిన తల్లిదండ్రులు

**దేవరకొండ నీలగిరి వార్త**




దేవరకొండ పట్టణ 12వ వార్డు అయ్యప్ప నగర్ అంగన్వాడి కేంద్రంలో స్వపరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు డీసీపీఓ,సిడిపిఓ, ఏసిడిపిఓ, సూపర్వైజర్స్ అంగన్వాడి టీచర్స్ తో పాటు వివిధ హోదాలలో పాఠశాలకు ముస్తాబై వచ్చారు. చిన్నారులను ముస్తాబు చేస్తూ తల్లిదండ్రులు సైతం మంత్రముగ్ధులయ్యారని అంగన్వాడీ టీచర్ వినోద తెలిపారు. అధ్యంతం పాఠశాలలో చిన్నారులు టీచరుగా వ్యవహరిస్తూ బోధించిన తీరు అలరించాయని తెలిపారు. వీరికి పాఠశాల అంగన్వాడీ టీచర్ తరగతి గదిలో బోధనలను మిగతా చిన్నారులకు చెప్పించి వారికి బహుమతులు అందజేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఆయా తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఆనందోత్సాహాలు

- శిరీషకు ఘనంగా శ్రీమంతం - దీవించిన తల్లులు

**ఖమ్మం, నీలగిరి వార్త, మార్చి 13:**

స్థానిక బురహాన్ పురం అంగన్వాడి కేంద్రంలో ఓ గర్భిణీకి ఘనంగా శ్రీమంతం చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని పిల్లలు ఆనందంతో గడిపారు. నగర పరిధిలోని 52 వ డివిజన్ లో గల అంగన్వాడీ కేంద్రం టీచర్ మహమ్మద్ రజియా గర్భిణీ అజ్మీర శిరీషకు ఆహ్వానం పలికారు. శిరీష ఆమె భర్త కిషోర్ లను గురువారం సాదరంగా ఆహ్వానించారు. ఆ దంపతులకు రజియాతో పాటు అంగన్వాడీ ఆయా బట్టు పద్మ, అంగన్వాడి కేంద్రంలోని పిల్లల తల్లులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. చీర, జాకెట్, పూలు, పండ్లు శిరీషకు బొట్టు పెట్టి అందజేసి శ్రీమంతం చేశారు. పిల్లల తల్లులు ఆమెను దీవించారు.



## పాలేరు వాగులో పడి తడకమల్ల వ్యక్తి మృతి

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ మార్చి 13**

పొలం కాడికి వెళ్లేందుకు పాలేరు ఆగు దాటుతుండగా ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ మల్లికంటి లక్ష్మయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని తడకమళ్ళ గ్రామానికి చెందిన అనంతుల లింగయ్య రోజు మాదిరిగా గ్రామ శివారులోని తన పొలం కాడికి వెళ్తూ వాగులో పడి మృతి చెందినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం ఐదు గంటల సమీపంలో మృతదేహం వాగులో లభ్యమైనట్టు ఎస్సై తెలిపారు. బుద్ధుని కుమారుడు అనంతుల సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## బీసీ యువనేత డాక్టర్ ర్యాగ అరుణ్ కు బీసీ ఉద్యమ బాధ్యతలు అప్పగించాలి

- బీ.సీ.సంక్షేమసంఘంజాతీయ ప్రధానకార్యదర్శిపచ్చిపాల
- రామకృష్ణ యాదవ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 13**



మునగాల: బీ.సీ.ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ బీ.సీ. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, తనయుడు బీ.సీ. సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచన మేరకు అధ్యక్ష పదవి ఇవ్వాలని బీ.సీ.విద్యార్థి సంఘం జాతీయప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు, ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ, డాక్టర్ ర్యాగ అరుణ్ కు సమాజంలో ఉన్న పేదవాళ్లకు సాయం చేసే మంచి గుణం ఉన్నదని తండ్రికి తగ్గ తనయుడుగా ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎంతోమంది పేద విద్యార్థుల చదువులకు ఆయన సహాయం చేశారని విద్యావంతుడుగా యువతను భాగస్వామ్యం చేసి బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తాడని అన్నారు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడిగా డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్ ను నియమించాలని ఆయన అన్నారు గత 50 సంవత్సరాలుగా బీసీల కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప పోరాటయోధుడు ఆర్ కృష్ణయ్యని ఆయన కొనియాడారు,

## పరకాల పట్టణ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

- ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలి.
- పరకాల మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని పరకాల మున్సిపాలిటీ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పరకాల పట్టణ అభివృద్ధికి మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని, పట్టణ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పట్టణ ప్రజల సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే తాగునీరు, పారిశుధ్యం, తదితరా అంశాలపై చర్చించారు. పట్టణ కేంద్రంలో పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.




## రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వంచ నందు రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ కె.ఉదయ్ కుమార్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. ఉదయ్ మాట్లాడుతు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సైలని బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం దర్గాను సందర్శించి,ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో శాంతి, సౌహార్ద్రం నెలకొనాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు..



## జీడీ ఉగాది పురస్కారాల గోడపత్రిక ఆవిష్కరించిన

- కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు రాజనాల శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జీడీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ వారి "ఉగాది పురస్కారాల– 2026" కరపత్ర ఆవిష్కరణ. ఈనెల 15వ తేదీ ఆదివారం నాడు హనుమకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో జేబీ కల్చర్ వారు ఉగాది పురస్కార కార్యక్రమం కరపత్రం ఆవిష్కరణ జరిగింది. గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా జేపీ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కళాకారులను, వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందిస్తున్న వ్యక్తులను గుర్తించి పురస్కారాలు అందజేస్తూ ప్రోత్సహిస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివని అభినందించారు. ఆదివారం ఉదయం ప్రారంభమయ్యే వివిధ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఉదయం కవితలు చిత్రలేఖనం వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు, అదే రోజు సాయంత్రం 6:00కి సకల కళల జాతర – 2026, సాంస్కృతిక కార్యక్రమాలు, "ఉగాది పురస్కారాలు" అందజేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివ తెలిపారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా అందరూ పాల్గొనవచ్చునని తెలిపారు. నేడు జరిగిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో సిరిమల్లె కుమారస్వామి, బొల్లం మధు, సోల విజయ్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



## కోహినూర్ బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించిన వరంగల్ డీసీసీ అధ్యక్షులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని మండీ బజార్ ప్రాంతంలో మహమ్మద్ వహీద్ ఏర్పాటు చేసిన నూతన కోహినూర్ బిర్యానీ సెంటర్ ను వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మహమ్మద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దుకాణ యజమాని మహమ్మద్ వహీద్ అయూబ్ మహమ్మద్ గారిని ఆహ్వానించి రిబ్బన్ కట్ చేయించి షాపును ప్రారంభింపజేశారు.ఈ సందర్భంగా అయూబ్ మహమ్మద్ మహమ్మద్ వహీద్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇలాంటి వ్యాపారాలు మరింత ముందుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమాలోద్దీన్ , కరాటే ప్రభాకర్ , అరెల్లి రవి,మహమ్ముద్ , ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.






## శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు

- విశ్వక్సేన ఆరాధన, అంకురార్పణ, దీక్ష స్వీకరణ శేష వాహన సేవ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం లో బ్రహ్మోత్సవాలలో ఈ రోజు మొదటి రోజు ఉదయం స్వామి వారికి పంచవింశతి కలశ స్నపనం అభిషేకం జరిగింది. సాయంత్రం వరంగల్ జిల్లా కోర్ట్ జడ్జి క్షమ దేశ్ పాండే తో వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు తోట సంపత్ కుమార్ , కార్యదర్శి బూరెల సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన వందలాది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవం జరిగింది. విశ్వక్సెన ఆరాధన,అంకురార్పన, దీక్ష స్వీకరణ, శేష వాహనసేవ ఈ కార్యక్రమల్లో ఆలయ అర్చకులు ఆరుట్ల గోపాలచారి , ప్రదీప చార్యులు, ఠయ్యాల రాఘవచారీ బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు, మహిళా భక్తబృందం, భక్తులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల బోధన భేష్

**ఖమ్మం రూరల్, నీలగిరి వార్త మార్చ్13:**

రూరల్ మండల పరిధి తల్లంపాడులో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మండల పరిషత్ పాఠశాలలు ఆంగ్ల బోధనలో ముందున్నాయని,తల్లంపాడుప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని సర్పంచ్ అంబేద్కర్ అన్నారు. శనివారం ఖమ్మం రూరల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల తల్లంపాడులో జరిగిన స్కూల్ డే కమ్ ఫేర్వెల్ పార్టీ వేడుక సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. విద్యార్థుల ఆంగ్ల ఉపన్యాసం అద్భుతంగా ఉందని మెచ్చుకున్నారు.పాఠశాలకు కావలసిన సదుపాయాలను కల్పించే ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. పూర్వ ఉపాధ్యాయులు పీవీ రమణ పంపిణీచేసిన పరీక్ష ప్యాడ్ లను పెన్నులు విద్యార్థులకు అందించారు.సభకు అధ్యక్షత వహించిన పాఠశాల హెచ్ ఎం హైమావతి మాట్లాడుతూ ఎఫ్రీ చైల్డ్ రీడింగ్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహం అభినందనీయమని అన్నారు. ఉపాధ్యాయులు,కవి, కటుకోర్భ్వల రమేష్ సభా సమన్వయం చేశారు. సభ ప్రారంభానికి ముందు విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగలక్ష్మి,రాకేష్, విశ్రాంత ఉపాధ్యాయులు పీవీ రమణ,వార్డు కౌన్సిలర్లు అశోక్,కార్తీక్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## జాతర గ్రౌండ్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మున్సిపల్ 19వ వార్డు పరిధిలోని జాతర గ్రౌండ్ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మరియు సూపర్వైజర్ అంజమ్మ ఆదేశాల మేరకు చిన్నారులకు అన్నప్రాసన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేయడం జరిగింది ఇందులో 19వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి శిరీష 17వ వార్డు కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం ఇద్దరూ పాల్గొన్నారు వారికి సన్మానం చేయడం జరిగింది అంగన్వాడీ టీచర్ సరస్వతి ఆశ లత ఆయా స్వప్న గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.







# వాడీవేడిగా కామారెడ్డి బల్దియా లో పరిచయ కార్యక్రమం

**- అధికారులపై కౌన్సిలర్ల ఫైర్..**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపాలిటీలో నూతన పాలకవర్గ పరిచయ కార్యక్రమం వాడీవేడిగా సాగింది. పరిచయ కార్యక్రమం కాస్తా సాధారణ సర్వసభ్య సమావేశాన్ని తలపించింది. కౌన్సిలర్ల పరిచయం నుంచి మొదలుకుని మాటల యుద్ధం కొనసాగింది.సమస్యల ఏకరువు.. తన వార్డులో కరెంట్ సమస్యపై అడిగితే ఏఈ ఇష్టానుసారంగా సమాధానం చెప్పారని, వెంటనే అతన్ని సరెండర్ చేయాలని డిమాండ్ చేస్తూ 15వ వార్డు కౌన్సిలర్ సూరోజు వనిత పోడియం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. దాంతో మిగతా కౌన్సిల్ సభ్యులు సైతం వనితకు మద్దతు పలికారు. తక్షణమే ఏఈని సరెండర్ చేయాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్లందరూ ఏకం కావడంతో ఏఈ క్షమాపణ చెప్పారు. మున్సిపాలిటీలో డ్రెయినేజీలు నిండిపోయాయని, శానిటేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని.. పార్టీలతో సంబంధం లేకుండా అన్ని వార్డుల కౌన్సిలర్లు ఈ విషయంపై అధికారులను నిలదీశారు.నీటి లీకేజీల సమస్య తీవ్రంగా ఉందని, వీధి దీపాలను పట్టించుకోవడం లేదని కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మున్సిపాలిటీలో ఎంతమంది లేబర్ పని చేస్తున్నారో వివరాలు ఇవ్వాలని పట్టుబట్టారు. వార్డులలో అవసరమైన లేబర్ ఉండడం లేదని, ఎవరు పని చేస్తున్నారో.. ఎవరు పని చేయడం లేదో తెలియడం లేదన్నారు. పట్టణంలో మొత్తం ఎంతమంది లేబర్ ఉన్నారు.. ఎంతమంది విధులకు హాజరు అవుతున్నారు.. హాజరు కాని లేబర్లు ఎంతమంది ఉన్నారు. హాజరు కాని లేబర్ ఎక్కడ పని చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కొంతమంది లేబర్ అధికారులు, నాయకుల ఇళ్లల్లో పనిచేస్తూ మున్సిపల్ నుంచి జీతాలు పొందుతున్నారని, వారి వివరాలు ఇవ్వాలన్నారు.వచ్చే కౌన్సిల్ సమావేశం నాటికి పూర్తిస్థాయి లేబర్లు తమ




కళ్లముందు హాజరు కావాలని, ఎవరు ఎక్కడ పని చేస్తున్నారో తమకు నేరుగా పరిచయం చేయాలని కౌన్సిలర్లు సూచించారు. వార్డు ఆఫీసర్లు వార్డుల్లో సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని, వార్డు ఆఫీసర్ సమస్య పరిష్కరించాక కౌన్సిలర్ వద్దకు ఎందుకు వస్తుందని నిలదీశారు. కొంతమంది వార్డు ఆఫీసర్లు, ఇతర శాఖల అధికారులు తమ పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అధికారులందరు కౌన్సిలర్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పని చేస్తారని కమిషనర్ హామీ ఇచ్చారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, వైస్ ఛైర్‌పర్సన్ కాసర్ల గోదావరి, ఆయా వార్డు కౌన్సిలర్లు, అధికారులు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి కంచర్ల నర్సాగౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శాంతి థియేటర్లో జనసేన పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో జనసేన పార్టీ బలోపదానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. కామారెడ్డి జిల్లాలో జనసేన పార్టీకి సభ్యత్వ నమోదులో భాగంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత అడుగుజాడల్లో నడుస్తామని నర్సా గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సాదక్ లో శ్రీకాంత్, ఎన్ మల్లేష్, డి పాండు, పత్రి శంకర్, పి ఈశ్వర్, నవీన్ కుమార్ విజయ్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోటగిరి మండలం ఎత్తొండ క్యాంప్ గ్రామంలో పశు వద్య శిబిరం

**కోటగిరి, మార్చి 13, నీలగిరి వార్త ప్రతినిధి.,**

కోటగిరి మండలంలోని ఏ తొండ క్యాంపు గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ వీరమని శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆవు,గేదె జాతి 3 నెలల పైన వయసు గల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాల పంపిణీ చేయటం జరిగింది కార్యక్రమంలో పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ సురేష్ కుమార్, సిబ్బంది సుధీర్ గౌడ్, అటెండర్లు లక్ష్మీ,భూమేష్ ,భాస్కర్, సతీష్ పశుమిత్ర రాజేశ్ నాయకులు అర్జున్,పశు పెంపకందార్లు పాల్గొన్నారు.



# బాలికల ఆరోగ్యమే పరమావధి

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 'ప్రాజెక్ట్ శక్తి' ప్రారంభం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి గర్ల్స్ హైస్కూల్‌లో రీయూజెబుల్ సానిటరీ పాడ్స్ పంపిణీ..ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి. కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి మరియు హైదరాబాద్ ఈస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో, ఎస్బీఐ (గాదీ×) కార్పొరేట్ సోషల్ ఫండ్స్ సహకారంతో విద్యార్థినులకు రీయూజెబుల్ సానిటరీ పాడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 'ప్రాజెక్ట్ శక్తి' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య, ముఖ్య అతిథిగా విచ్చేశారు.బాలికల ఆరోగ్యంపై శ్రద్ధ అభినందనీయం: ఏఎస్పీ చైతన్య..ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, యుక్త వయసులో ఉన్న అమ్మాయిలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థినులు చదువుపై మరింత ఏకాగ్రత చూపగలరని, బాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రోటరీ క్లబ్ ఇంతటి భారీ కార్యక్రమాన్ని చేపట్టడం నిజంగా అభినందనీయమని కొనియాడారు. ప్రతి విద్యార్థిని ధైర్యంగా చదువుకుంటూ సమాజంలో రాణించాలని ఆకాంక్షించారు. రూ. 26 లక్షల విలువైన పాడ్స్ పంపిణీ: రోటరీ సభ్యులు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డా॥ యం. జైపాల్ రెడ్డి మరియు ఇతర ప్రతినిధులు మాట్లాడుతూ.. జిల్లాలోని సుమారు 36 పాఠశాలల్లో 26 లక్షల పైగా విలువైన రీయూజెబుల్ సానిటరీ పాడ్స్‌ను పంపిణీ చేయాలని రోటరీ క్లబ్ నిర్ణయించిందని తెలిపారు. దీనికి ఆర్థిక సహకారం అందించిన ఎస్బీఐ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి ఈ సందర్భంగా విద్యార్థినుల తరపున రోటరీ సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బీఐ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గోపీనాథ్ రెడ్డి, డిజిసివో సుకన్య, ప్రాజెక్ట్ ఛైర్మన్ సి.వి. సుబ్బారావు, గోవింద పుట్ట, రోటరీ అధ్యక్షులు వై. శంకర్, సెక్రటరీ ఎస్. కృష్ణహరి, ట్రెజరర్ వెంకటరమణ, సీనియర్ సభ్యులు శ్రీశైలం, పి. సత్యం, సుధాకర్, కాశీనాథం, జగన్నాథం మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డిలో పారిశ్రామిక వాడ (ఇండస్ట్రియల్ కారిడార్) ఏర్పాటు చేయాలని కేంద్ర భారీ పరిశ్రమలు &

**-ఉక్కు శాఖ సహాయ మంత్రి కి ఎమ్మెల్యే వినతి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డిలో పారిశ్రామిక వాడ (ఇండస్ట్రియల్ కారిడార్) కేంద్ర భారీ పరిశ్రమలు & ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ని దేశ రాజధాని ఢిల్లీలో కలిసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన ప్రకటనలోకామారెడ్డి జిల్లా కేంద్రంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చెయటమే కాకుండా జిల్లా కేంద్రంతో పాటు 7 మండలాలలో యువతకి, మహిళలకి ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు సంఘటితంగా నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ కి విన్నవించినట్టు ఆయన తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, విద్యావంతులైన యువకులు, మహిళలకి కొదవ లేదని, వారిని భాగస్వామ్యం చేస్తూ పరిశ్రమలు నెలకొల్పితే ప్రస్తుతం ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా ఉత్పాదకత పెరిగి అభివృద్ధి చెందిన ప్రాంతంగా కామారెడ్డి ప్రాంతానికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయమై మంత్రిగారు మౌఖిక ఆదేశాలు జారీ చేసి సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు (మీవీజు) ఇతర విభాగాల వారితో సమగ్ర విచారణ చేపడతామని మంత్రి సూచించినట్టు తెలిపారు.



# నిశీధిలో రక్షణ కవచం ఆపరేషన్ కవచ్

**- అర్ధరాత్రి వేళ క్షేత్రస్థాయిలో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు.**
**- ఆపరేషన్ కవచ్: దొంగతనాల నియంత్రణే లక్ష్యం**
**- నేరగాళ్ల గుండెల్లో వణుకు: 'పాప్లిన్' డివైస్‌తో**
**-ప్రజల కంటి నిండ నిద్ర కోసం పోలీసుల పహారా: సిబ్బందితో కలిసి టీ తాగుతూ ఉత్సాహపరిచిన జిల్లా ఎస్పీ.**
**- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు**
**- నిబద్ధతతో పనిచేస్తున్న పోలీసులకు ఎస్పీ కితాబు: సిబ్బందితో ఆత్మీయ పలకరింపు.**
**- జిల్లా ఎస్పి శ్రీ యం రాజేష్ చంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజల ప్రాణాలకు రక్షణ కవచంలా, నేరగాళ్ల గుండెల్లో వణుకు పుట్టించేలా కామారెడ్డి జిల్లా పోలీస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరంతర నిఘా నేత్రం 'ఆపరేషన్ కవచ్'. నగరం నిద్రపోతున్నా, రహదారులు నిశ్శబ్దంగా ఉన్నా.. ప్రతి మలుపులోనూ పోలీసుల పహారా ఉంటూ, అటు దొంగతనాల నియంత్రణకు, ఇటు రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ కార్యక్రమం ఒక పటిష్టమైన ఆయుధంగా మారింది. 'మనం మేల్కొని ఉంటేనే జిల్లా ప్రశాంతంగా నిద్రపోతుంది' అనే నినాదాన్ని గుండెల్లో నింపుకుని, చీకటి ముసిరిన వేళ ప్రజల కంటి నిండా నిద్ర కోసం తమ కంటి రెప్ప వాల్చకుండా కాపలా కాసే కర్తవ్యంలో భాగంగా.. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర స్వయంగా అర్ధరాత్రి వేళ క్షేత్రస్థాయిలోకి అడుగు పెట్టారు. శాంతిభద్రతల పరిరక్షణలో కీలక భూమిక పోషిస్తున్న 'ఆపరేషన్ కవచ్' తనిఖీలను ఆకస్మికంగా పర్యవేక్షిస్తూ, నిశీధిలో కూడా ప్రజలలకు భరోసాగా నిలిచారు."ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దొంగతనాలు జరగకుండా అరికట్టడమే ప్రధాన లక్ష్యంగా సాగుతున్న ఈ తనిఖీల్లో, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ముఖ్యంగా అనుమానాస్పద వ్యక్తులను "పాప్లిన్" డివైస్ ద్వారా ఈ రోజు 285 మందిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగినదని, అదే విధంగా నేర చరిత్ర ఉన్నవారిని జల్లెడ పడుతున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా, అప్రమత్తంగా ఉండాలని విధుల్లో ఉన్న సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు. ఆపరేషన్ కవచ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈ రోజు మొత్తం 305 మందిని తనిఖీ చేయగా 14 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.అనంతరం సిరిసిల్ల రోడ్ చౌరస్తా వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పర్యవేక్షిస్తూ, అక్కడే








విధుల్లో ఉన్న సిబ్బందితో కలిసి ఎస్పీ టీ, స్నాక్స్ తీసుకుంటూ వారిని ఉత్సాహపరిచారు. నిశీధిలో నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది సేవలను ప్రత్యేకంగా అభినందిస్తూ, అలసటకు లోనవకుండా ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. చివరగా, ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ.. పోలీసులు మీ ప్రాణాల కోసం, ఆస్తుల రక్షణ కోసం 24/7 పహారా కాస్తున్నారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, కామారెడ్డి ఎస్హెచ్ఓ నరహరి, మాచారెడ్డి ఎస్హెచ్ఓ అనిల్, సదాశివనగర్ ఎస్హెచ్ఓ పుష్ప రాజు, ఎల్లారెడ్డి ఎస్హెచ్ఓ మహేష్, నసరూళ్ళబాద్ ఎస్హెచ్ఓ రాఘవేంద్ర, బాన్స్ వాడ యస్ఐ రాములు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాత్రి విధుల్లో పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ సంక్షేమం అభివృద్ధి తో ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నా...తెలంగాణ లో దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వ స్వామి ఆలయ విస్తరణ పనులు నిరాటంకంగా కొనసాగాలని స్వామివారిని వేడుకున్నా..మరో వెయ్యి ఏళ్ళు భక్తుల రద్దీకి సరిపడ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాం.150 కోట్లతో నాలుగు ఎకరాలలో అభివృద్ధి పనులు సాగుతున్నాయి తిరుమల తరహాలో వేములవాడ ను అభివృద్ధి చేస్తున్నాం...



# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు వదంతులు, అసత్య ప్రచారాలు నమ్మవద్దు

- కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా ఎనర్జీ మానిటరింగ్ కమిటీ సమావేశం
- హాజరైన ఎస్పీ మహేష్ బి గీతే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ఎనర్జీ మానిటరింగ్ కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిలిండర్ల పంపిణీ, స్టాక్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కమిటీ సభ్యులు, సిలిండర్ ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎనర్జీ మానిటరింగ్ కమిటీ జిల్లా చైర్మన్ గా కలెక్టర్, కన్వీనర్ గా జిల్లా పౌరసరఫరాల అధికారి, సభ్యులుగా వివిధ శాఖల అధికారులు ఉంటారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని, వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సూచించిన ధరలకు మాత్రమే సిలిండర్లను విక్రయించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లు, స్కూళ్లు, అనాథ శ్రమాలు, ఆస్పత్రులకు ఇబ్బంది లేకుండా సిలిండర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ.. గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టించవద్దని, బ్లాక్ దందా చేయవద్దని సూచించారు. సిలిండర్ పక్కదారి పట్టినా.. బ్లాక్ దందా చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాధాభాయ్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, అఫ్జల్ బేగం, సౌజన్య, రూపేష్, లక్ష్మీరాజం, రజిత, గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో హాస్పిటల్లో నవజాత శిశువుల కిట్లు పంపిణీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కామారెడ్డి ప్రభుత్వ ఏరియా జనరల్ హాస్పిటల్లో నవజాత శిశువుల కొరకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జడ్జి నాగరాణి, ఆర్డీవో వీణ, ఎమ్మార్వో హిమా బిందు, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా నవజత చిన్నారుల తల్లులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జడ్జి నాగరాణి, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో నవజత శిశువుల కొరకు కిట్లను అందించినందుకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ వారిని అభినందిస్తున్నాను అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడానికి అందరూ ముందుకు రావాలని కోరారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆదేశాల మేరకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నవజాత శిశువుల కొరకు 16 వందల రూపాయలు గల 40 కిట్లను వారి తల్లులకు అందజేయడం జరిగిందని, ఇటి అవకాశాన్ని కల్పించినందుకు జిల్లా జడ్జి నాగరాణి కి, సూపరిండెంట్ వెంకటేశ్వర్ల కి, ఆర్డిఓ వీణ కి, ఎమ్మార్వో హిమ బిందు కి, ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్ గుప్తా, కోశాధికారి కస్వ వెంకటేష్ గుప్తా, మహిళా విభాగం అధ్యక్షులు నీల రజిని, కార్యదర్శి చిలువేరి శ్రీదేవి, కోశాధికారి గజవాడ అన్నపూర్ణ, యువజన నాయకులు ఈశ్వర్ గుప్తా చరణ్, ప్రవీణ్, నికిల్







ఐవిఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు వద్ద ఉన్న హిందూ స్మశానం లో సమస్యల విలయతాండవం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు వద్ద ఉన్న హిందూ స్మశానం లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ల స్మశానం సందర్శన సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని 8వ వార్డు పరిధిలోని పెద్ద చెరువు వద్ద ఉన్న స్మశాన వాటికను బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ల బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, 39 వ వార్డు కౌన్సిలర్ మోటూరీ శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణంలో అంతటా ఉన్నట్టుగానే స్మశానం కూడా సమస్యల వలయంలో కూరుకు పోయిందని అన్నారు. చీకటి పడితే కరెంటు కనెక్షన్ లేదు అని, అంత్యక్రియల సమయంలో ఉండాల్సిన కనీస వసతులు లేవని, గత పాలక వర్గం కోట్లకు కోట్లు స్మశానానికి నిధులు కేటాయించారు కానీ వసతులు ఎందుకు ఏర్పాటు చేయలేదని అన్నారు. కాంట్రాక్టు చేసిన వారి తప్పిదమా, లేక బిల్లు రికార్డు చేసిన అధికారుల తప్పిదమా అర్థం కావడం లేదని అన్నారు. వర్షాలకి కొట్టుకుపోయిన రోడ్లు , విద్యుత్ స్తంభాలు ఇంకా మరమ్మత్తులు చేయలేదని స్మశాన వాటిక వద్దకు వాహనం పోవడానికి రోడ్డు సౌకర్యం కూడా లేని దుస్థితికి స్మశానం ఉందని ఇప్పటికి అయినా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసుల ఉత్తమ ప్రదర్శన

- 11 పతకాలతో (1 రజతం, 10 కాంస్యం) సత్తా చాటిన కామారెడ్డి జిల్లా క్రీడాకారులు
- క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వేదికగా ఫిబ్రవరి 16 నుండి 21 వరకు నిర్వహించిన 'తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్'లో కామారెడ్డి జిల్లా పోలీస్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచి మొత్తం 11 పతకాలు (1 రజతం, 10 కాంస్యం) సాధించారు. జిల్లాకు గర్వకారణంగా నిలిచిన విజేతలను, టీం ఇంచార్జ్ అయిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించి, వారికి పతకాలు అందజేశారు. క్రీడాకారులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. "పోలీసు విధి నిర్వహణలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని అధిగమించడానికి క్రీడలు ఒక దివ్యౌషధంలా పనిచేస్తాయని, ఇవి శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయని" తెలిపారు. గెలుపు ఓటములు సహజమని పేర్కొంటూ, పతకాలు సాధించిన వారు జాతీయ స్థాయిలో రాణించేలా మరింత పట్టుదలతో కృషి చేయాలని, ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని భవిష్యత్తులో విజయాలు సాధించాలని



ఆయన దిశా నిర్దేశం చేశారు. పోటీల ఫలితాల్లో భాగంగా, టేబుల్ టెన్నిస్ పురుషుల సింగిల్స్‌లో పీసీ జి. తిరుపతి రజత పతకం సాధించగా, ఆర్చరీలో పీసీ ఎన్. సరిచంద్, పవర్ లిఫ్టింగ్ 66 కిలోల విభాగంలో పీసీ జనకిరామ్, రెజ్లింగ్ 92 కిలోల విభాగాల్లో పీసీ బాలరాజ్, ఏఆర్‌పీసీ జె. అంకోష్, మరియు 97 కిలోల విభాగంలో ఏఆర్‌పీసీ ఎన్. ప్రభు కాంస్య పతకాలు గెలుచుకున్నారు. మహిళా విభాగంలో 30 కిలోమీటర్ల సైక్లింగ్‌లో డబ్ల్యూపీసీ ఎం. రాజిత, కబడ్డీ పోటీల్లో డబ్ల్యూహెచ్‌సీ డి. బుజ్జి, డబ్ల్యూపీసీ బి. సవితారాణి, డబ్ల్యూపీసీ ఎం. రేఖ, డబ్ల్యూపీసీ కె. ప్రియాంకల బృందం కాంస్య పతకాలతో జిల్లా కీర్తిని చాటారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి మోసాలకు పాల్పడిన నిందితుల అరెస్ట్

- ఫోన్‌పే, పేటీఎం ద్వారా రూ.18 లక్షలకు పైగా మోసం..
- దోచుకున్న డబ్బులతో ఎవ్99 బెట్టింగ్ యాప్‌లో పెట్టుబడులు.
- వివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గంగాధర మండలం ఓద్యారం గ్రామానికి చెందిన సత్పది సాయితరుణ్ (27) స్వగ్రామంలోని వెంకటేశ్వర దేవాలయంలో పూజారిగా పని చేస్తూ ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడ్డాడు. బెట్టింగ్‌లో భారీగా డబ్బులు కోల్పోవడంతో, మళ్లీ బెట్టింగ్ ఆడేందుకు సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. అందులో భాగంగా వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన చెన్నమాధవుని రామరాజు (రిటైర్డ్ వీఆూ) ప్రతిరోజు వాకింగ్ కోసం ఓద్యారం గ్రామానికి వచ్చేవాడు. ఈ పరిచయాన్ని ఉపయోగించుకున్న సాయితరుణ్, రామరాజుతో స్నేహం పెంచుకుని అతని దగ్గర డబ్బులు కాజేయాలనుకొని, ఒకరోజు రామరాజు ఇంటికి వెళ్లి, అతని మొబైల్‌లో ౘ్రష్త్రశీఅవూవ, ౘ్ఖువ్ఎ అప్లికేషన్లు సరిగా పనిచేయడం లేదని చెప్పి కొత్త పిన్ నంబర్లు సెట్ చేస్తానని నమ్మబలికాడు. తనకు గుర్తుండేలా పిన్ నంబర్లు మార్చాడు. ఆతరువాత రామరాజు తిరుపతికి దర్శనానికి వెళ్లాలని చెప్పడంతో, దర్శన టికెట్లు మరియు ట్రైన్ టికెట్లు బుక్ చేస్తానని నమ్మించి అతని మొబైల్ తీసుకున్నాడు. అలా రామరాజుకు తెలియకుండా అతని ౘ్రష్త్రశీఅవూవ, ౘ్ఖువ్ఎ ద్వారా విడతల వారీగా మొత్తం రూ.18,46,885/- ను ఇల్లంతకుంట మండలం నరసక్కపేట గ్రామానికి చెందిన ధామేర హరీష్ ఖాతాకు ట్రాన్స్ఫర్ చేశాడు. తర్వాత ఆ డబ్బులను హరీష్ ద్వారా ఎతీఅఎవ్ 99 అనే బెట్టింగ్ యాప్‌లో సాయితరుణ్ ఐడీలకు ట్రాన్స్ఫర్ చేయించి బెట్టింగ్ ఆడాడు. ఇందుకు ప్రతిగా హరీష్‌కు కమిషన్ రూపంలో దాదాపు రూ.1 లక్ష ఇచ్చాడు. అయితే ఆ మొత్తం డబ్బు కూడా బెట్టింగ్‌లో పోయింది. రామరాజు టికెట్ల గురించి అడిగినప్పుడల్లా సాయితరుణ్ వివిధ కారణాలు చెబుతూ





తప్పించుకుంటూ వచ్చాడు. చివరకు మోసపోయానని గ్రహించిన రామరాజు బోయినపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీనిపై బోయినపల్లి ఎస్సై రమాకాంత్ కేసు నమోదు చేశారు. తదుపరి వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేపట్టారు, ఈ క్రమంలో నిందితుడు కొంతకాలం ఉత్తరప్రదేశ్‌లోని దేవాలయాలకు వెళ్లి అక్కడే ఉండి, తరువాత తిరిగి ఓద్యారం వచ్చి హరీష్‌ను ఫోన్ చేసి వెంకట్రావుపల్లి గ్రామంలోని రాజన్న హోటల్ వద్దకు రమ్మనగా సాంకేతికత ఆధారంగా వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ సాయి తరుణ్, హరీష్ లను అరెస్ట్ చెసి వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు , నగదు 80,000 నగదు స్వాధీన పర్చుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఫోన్‌పే, పేటీఎం వంటి డిజిటల్ లావాదేవీలకు సంబంధించిన పిన్ నంబర్లు, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు

# ఆటో డ్రైవర్లతో భక్తుల పట్ల మర్యాదగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించేటట్లు ప్రతిజ్ఞ

- ట్రాఫిక్ సిఐ మోడెం సురేష్ ప్రతిజ్ఞ
- ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు వచ్చే భక్తుల పట్ల మర్యాదగా ఉంటామని, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించేటట్లు ప్రతిజ్ఞ చేపించిన వేములవాడ పట్టణ ట్రాఫిక్ సీఐ మోడెం సురేష్‌దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టణం లోని తిప్పపూర్ బస్టాండ్ వద్ద గల వేములవాడ మండల ఆటో డ్రైవర్స్ యూనియన్ పాయింట్ వద్ద ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ప్రతీ ఆటో డ్రైవర్ వేములవాడ కు వచ్చే భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, వాహనానికి సంబంధించిన పత్రాలు అనగా రిజిస్ట్రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఫిట్నెస్, ఇతరత్రా పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఆటో డ్రైవర్స్ అందరూ యూనిఫాం వేసుకుని ఎల్లప్పుడూ జాగరుకతో ఉంటూ యాక్సిడెంట్లు జరగకుండా ఉండవలెనని సూచించారు. ఆటో డ్రైవర్ల అందరితో మోటారు వాహన చట్టంలోని నియమాలను పాటించేటట్లు, భక్తుల యెడల క్రమశిక్షణతో, మర్యాదగా ఉండేటట్టు ట్రాఫిక్ సిఐ మోడెం సురేష్ ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో దాదాపు రెండు వందల మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.






# కామారెడ్డి జిల్లాలో బాలికల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం హెచ్ పి వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ అందుబాటు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో బాలికల ఆరోగ్య రక్షణ కోసం హూ౦ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది.

ఈ వ్యాక్సిన్ ప్రస్తుతం బాన్సువాడ ఎం సి హెచ్ ఆసుపత్రి మరియు కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో ఉచితంగా ఇవ్వబడుతోంది.

గర్భాశయ క్యాన్సర్ మహిళల్లో గర్భాశయపు దిగువ భాగం అయిన సర్విక్స్‌ను ప్రభావితం చేసే తీవ్రమైన వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనల ప్రకారం సుమారు 99.7% గర్భాశయ క్యాన్సర్ కేసులు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హూ౦) వల్లే సంభవిస్తాయి. సాధారణంగా ఈ వైరస్ ఇన్ఫెక్షన్ చాలా సందర్భాల్లో స్వయంగా తగ్గిపోతుంది. అయితే కొన్ని సందర్భాల్లో అధిక ప్రమాదకరమైన హూ౦ రకాల ఇన్ఫెక్షన్ కొనసాగితే కాలక్రమేణా క్యాన్సర్‌కు దారితీసే అవకాశం ఉంది.

భారతదేశంలో మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్ గా గుర్తించబడింది. 2022 సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 79,103 కొత్త కేసులు మరియు 34,805 మరణాలు నమోదయ్యాయి. ఇందులో ఎక్కువ శాతం కేసులు హెచ్ పి వి టైప్-16 మరియు టైప్-18 వల్ల సంభవిస్తాయి. ఈ రెండు రకాల వైరస్‌లను లక్ష్యంగా చేసుకొని (క్వాడ్రివాలెంట్) హెచ్ పి వి వ్యాక్సిన్ తయారు చేయబడింది. ఈ వ్యాక్సిన్ ఒక సురక్షితమైన నాన్-లైవ్ రీకాంబినెంట్ వ్యాక్సిన్. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి వైరస్‌పై యాంటీబాడీలు తయారయ్యేలా చేస్తుంది. భవిష్యత్తులో వైరస్‌కు గురైనా ఈ యాంటీబాడీలు వైరస్ కణాల్లోకి ప్రవేశించకుండా అడ్డుకొని క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

ఈ వ్యాక్సిన్ 14 సంవత్సరాలు పూర్తయి 15 సంవత్సరాలు నిండని బాలికలకు ఇవ్వడం అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. చిన్న వయసులో వ్యాక్సిన్ తీసుకున్నప్పుడు శరీరంలో రోగనిరోధక ప్రతిస్పందన ఎక్కువగా ఏర్పడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా 2006 సంవత్సరం నుండి ఇప్పటివరకు 50 కోట్లకు పైగా డోసులు ఇవ్వబడ్డాయి. అంతర్జాతీయ ఆరోగ్య సంస్థల పర్యవేక్షణలో ఇది పూర్తిగా సురక్షితమని నిర్ధారించబడింది. సాధారణంగా స్వల్పమైన నొప్పి లేదా ఎర్రబడటం వంటి చిన్నపాటి ప్రభావాలు



మాత్రమే కనిపించవచ్చు. భారత ప్రభుత్వం తాజా శాస్త్రీయ ఆధారాల మేరకు ఒక్క డోసు (0.5 ఎమ్.ఎల్.) షెడ్యూల్‌ను అమలు చేస్తోంది. ఒకే డోసు కూడా దీర్ఘకాలిక రక్షణను అందిస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మొదటి మూడు నెలల పాటు ఈ వ్యాక్సిన్ గుర్తించిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ప్రతిరోజూ అందుబాటులో ఉంటుంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చు అయ్యే ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. టీకా వివరాలు ఖ-ఔ×చీ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ లో నమోదు చేయబడతాయి, దీని ద్వారా తల్లిదండ్రులు టీకా సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టీకా వేయించేటప్పుడు ఆధార్ వంటి ఐడి ప్రూఫ్, మొబైల్ నంబర్ (ౘూ నమోదు కోసం) మరియు తల్లిదండ్రుల సమ్మతి పత్రం అవసరం ఉంటుంది.

**కానీ కొన్ని పరిస్థితుల్లో టీకా వాయిదా వేయాలి:**

1 గతంలో ఏదైనా వ్యాక్సిన్‌కు తీవ్రమైన అలెర్జీ వచ్చినట్లయితే

2. ఆ రోజు తీవ్రమైన జ్వరం లేదా తీవ్రమైన అనారోగ్యం ఉన్నట్లయితే

3. ఇప్పటికే ప్రైవేట్‌లో పూర్తి హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకున్నట్లయితే

జిల్లాలోని తల్లిదండ్రులు తమ 14 సంవత్సరాల బాలికలను సమీపంలోని బాన్సువాడ ఎంసిఎచ్ లేదా కామారెడ్డి జి జి హెచ్ ఆసుపత్రులకు తీసుకువచ్చి ఉచితంగా హెచ్ పి వి టీకా వేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

ఈ టీకా ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చు.

# రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు

- 34 కేంద్రాల్లో ఏర్పాట్లు
- పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి
-హాజరుకానున్న విద్యార్థుల సంఖ్య 7,317
-గరిమ అగ్రవాల్, కలెక్టర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఈ నెల 14వ తేదీ శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారు.

**34 కేంద్రాల్లో పరీక్షలు..**

పదో తరగతి పరీక్షలకు మొత్తం 7317 మంది విద్యార్థులు హాజరుకానుండగా, బాలురు 3511, బాలికలు 3806 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో డెస్క్ లు, తాగునీరు, టాయిలెట్స్, ట్యూబ్ లైట్స్ ఇతర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో 34 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. కుసుమ రామయ్య జడ్పీ హైస్కూల్ (బాయ్స్) సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ వెంకంపేట సిరిసిల్ల, సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం పత్తిపాక వీధి సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ అంబేద్కర్ నగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) ఏ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) బీ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ నెహ్రూనగర్, ప్రభుత్వ హైస్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) తంగళ్ళపల్లి, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ చందుర్తి, జడ్పీ హైస్కూల్ రుద్రంగి, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) ఇల్లంతకుంట, కేరళ మోడల్ స్కూల్ ఇల్లంతకుంట, జడ్పీ హైస్కూల్ గాలిపెల్లి, జడ్పీ హైస్కూల్ జిల్లెల, జడ్పీ హైస్కూల్ లింగన్నపేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేములవాడ, గౌతం హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలికల) వేములవాడ, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ వేములవాడ, హంసిని డిజి హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్(బాయ్స్) గంభీరావుపేట్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్(బాలికల) గంభీరావుపేట్, జడ్పీ హైస్కూల్(బాయ్స్) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్(బాలికల) ముస్తాబాద్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట ఏ వింగ్, జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట బీ వింగ్, జడ్పీ హైస్కూల్ వీర్నపల్లి (వొకేషనల్), టీఎస్ మోడల్ స్కూల్ కోనరావుపేట, సిరిసిల్ల (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ధర్మారం, జడ్పీ హైస్కూల్ బోయినపల్లి(వొకేషనల్), జడ్పీ హైస్కూల్ విలాసాగర్ ల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

**144 సెక్షన్ అమలు..**

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు.

**పర్యవేక్షణకు బృందాలు..**

పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. చీఫ్ సూపరింటెం డెంట్లు 34, డిపార్ట్ మెంటల్ అధికారులు 34, సిట్టింగ్ స్క్వాడ్ 34, ఫ్లయింగ్ స్క్వాడ్ రెండు టీంలు, అడిషనల్ డిపార్టుమెంటు ఆఫీసర్స్, స్టేట్ లెవెల్ అబ్జర్వర్స్, కస్టోడియన్ అధికారులను నియమించారు.



ప్రశాంతంగా పరీక్షలు రాయాలి
పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్. ఎలాంటి ఒత్తిడి లేకుండా.. ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పరీక్షల మధ్య విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. పరీక్షా సమయనికంటే ముందే చేరుకోవాలి

# తెట్టెకుంట అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీమంతాలు. అన్నప్రాసన కార్యక్రమాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం తెట్టెకుంట అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీమంతాలు. అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ ఉపసర్పంచ్ ఇర్నాల రాజు సౌందర్య ఆదేశాల మేరకు సూపర్వైజర్ శశిరేఖ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీమంతలు చేయడం జరిగిందిఅంగన్వాడి టీచర్ మల్లేశ్వరి ఆయా తల్లులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# 25వ వార్డులో ఏళ్లనాటి వాటర్ ప్లాంట్ కష్టాలకు మోక్షం

- వార్డులో మున్సిపల్ చైర్మన్ పర్యటన
అంగన్‌వాడీ కేంద్రం, వాటర్ ప్లాంట్ పునరుద్ధరణపై ఆరా
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్డుల అభివృద్ధి: మున్సిపల్ చైర్మన్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక ప్రజాప్రతినిధులు వేగంగా స్పందిస్తున్నారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా మూతపడి ఉన్న వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించేందుకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మరియు వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ ఈ వాటర్ ప్లాంట్ సమస్యను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఏళ్ల తరబడి మూతపడటంతో స్థానిక ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ పుల్కం రాజు, నేడు స్వయంగా ప్లాంట్‌ను సందర్శించి సాంకేతిక లోపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారం మరియు సూచనల మేరకు వార్డులోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా మన్నారు. త్వరలోనే ఈ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు పూర్తి చేయించి ప్రజల వినియోగంలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా చైర్మన్ మరియు కౌన్సిలర్ పరిశీలించారు. కేంద్రంలో కల్పిస్తున్న వసతులు, పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.









కౌన్సిలర్ విన్నపానికి వెంటనే స్పందించి వార్డులో పర్యటించిన చైర్మన్‌కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, అంగన్వాడీ టీచర్ జ్యోతి సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీవిపి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఈ సందర్భంగా కామారెడ్డి టీజీవిపి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ, నేటి నుంచి ప్రారంభమయ్యేటువంటి ఏదైతే పదవ తరగతి పరీక్షలు ఉన్నాయో వాటిని దృష్టిలో పెట్టుకొని విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఫీజు కట్టలేదని హాల్ టికెట్స్ ఇవ్వకుండా వారిని వారి కుటుంబాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వెంటనే వీరిపైన డీఈఓ చర్యలు తీసుకోవాలి.అలాగే ఏదైతే కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి పరీక్ష కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలి విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి. అలాగే పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు నీటి వసతి వసతి మెడికల్ ఎమర్జెన్సీ ఆఫీసర్స్ ని ఏర్పాటు చేయాలి పదవ తరగతి పరీక్షలు రాస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని డీఈవో కి కోరడం జరుగుతా ఉంది. ఈ కార్యక్రమంలో విజయ్ అభిషేక్ శ్రావణ్ రాహుల్ అక్షయ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న కార్యాచరణ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయితీ, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న పరిశుభ్రత కార్యక్రమం లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని టెక్రియాల్ చెరువు వద్ద నిర్వహిస్తున్న శానిటేషన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.అనంతరం సదాశివ నగర్ క్రుప్రియల్ హైవే ఇరుపక్కల జరుగుతున్న శానిటేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.టెక్రియాల్ చెరువులో గణేష్, దుర్గాదేవి నిమజ్జనం జరిగిన ప్రదేశాలలో చెరువు పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు చెరువు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, శానిటేషన్ పనులు పూర్తి చేసి, సాయంత్రం లోపు ఆ ప్రాంతాన్ని సమతలంగా (లెవెల్) చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజల ఆరోగ్యం , పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చూడాలని ప్రజాప్రతినిధులు పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ మురళీ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి, వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి, కౌన్సిలర్ కొత్తపల్లి లలిత,పంచాయతీ, మున్సిపల్ , శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.













# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసం లో పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై తమ ప్రేమాభిమానాలను చాటిన ముస్లిం సోదరులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరియు పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరింత బలపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.మీ అందరి ఆశీర్వాదాలతో ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతాము.రమజాన్ మాసం అందరికీ శాంతి, సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాము అని తెలిపారు ఇచట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ రామతీర్థపు రాజు కౌన్సిలర్లు ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి వాసాల లావణ్య శ్రీనివాస్ వెంగళ అనిత శ్రీకాంత్ ముస్లిం నాయకులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# రుద్రవరంలో మహిళా సంఘం 2వ భవనం భూమి పూజ కార్యక్రమం

- మహిళా సంఘ 2వ భవనం మంజూరి వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గ ప్రత్యేక ధన్యవాదాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి చేతుల మీద భూమి పూజ చేయటం జరిగింది ఇట్టి కార్యక్రమం లో ఉప సర్పంచ్ బెజుగం మహేష్ వార్డు సభ్యులు తునికి స్వరూప నరేష్ ఎరుకల రజిత కిషన్ అలిపిరి సురేష్ రెడ్డి తాడెం లత శ్రీనివాస్ ఎర్ర గోక్కులరేవతి బాలయ్య కట్ట సంపత్ బాణాల రాజు గుండెల్లిశ్రీనివాస్ వంకాయల మహేశ్వర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తి కనకయ్య గారు సీసీ మేడం మహిళా సంఘం అధ్యక్షురాలు వివో మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు సభ్యులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు అన్ని కుల సంఘాల అధ్యక్షులు గ్రామప్రజలు ప్రజాప్రతినిధులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు మాజీ సర్పంచ్ లు పిల్లి కానుకయ్య, ఊరడి రాంరెడ్డి, పార్వతి రాంచంద్రం గౌడ్, మాజీ ఎంపీటీసీ లు గాలిపెల్లి స్వామి, వంకాల బుమయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు, హరికృష్ణ, భాస్కర్, తాడేం శ్రీనివాస్, గ్రామ కుల సంఘ అధ్యక్షులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పిఎం కిషన్ పథకం రైతులకు పెట్టుబడి సాయం వ్యవసాయానికి భరోసాను కల్పిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. . తాళ్లపూడి మండలంలో ఏర్పాటుచేసిన అన్నదాత సుఖీభవ పి.ఎం.కిసాన్ పథకం లో మూడవ విడత పంపిణీ కార్యక్రమం లో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు. శాసనసభ్యులు కలెక్టర్ కలిసి వ్యవసాయ శాఖ అద్వర్యం లో చేపట్టిన స్టాల్స్ ను సందర్శించారు. ఎమ్మెల్యే ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసిఅన్నదాత సుఖీభవ పీఎం కిసన్ పథకం ద్వారా రైతులకు ప్రతి సంవత్సరం రు 20, వేలు పెట్టుబడివ్యవసాయ సాయం అందిస్తున్నామని కొవ్వూరు నియోజక వర్గం లో 28 కొట్ల 68 లక్షల రూపాయలు అన్నదాత సుఖీభవ, పి.ఎం.కిసాన్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ద్వారా కొవ్వూరు లో ప్రజలుకు వాటర్ గ్రిడ్ ద్వారా ప్యూర్ ఫెర్ చేసిన వాటర్ పంపిణీ కి 115 కోట్ల తో నిధులు మంజూరు చేసారని అన్నారు. రానున్న పుష్కరాలకు నిధులు అవసరాన్ని కలెక్టర్ గుర్తించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రకృతి వ్యవసాయం పై దృష్టి పెట్టండి కలేక్టర్ సూచన. పి.ఎం. కిసాన్, అన్నదాత సుఖీభవ కార్యక్రమం లొ పాల్గొన్న జిల్లా కలెక్టర్ రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయం లో అధిక దిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో రైతు రోజురోజుకీ పురుగు మందులతో పాటు, ఎరువులు వాడకం కూడా గణనీయంగా పెంచారని, అవసరానికి మించి వాడవద్దని, అలాగే వారితో పాటు ఆదాయం వచ్చే, భూమికి లాభం కలిగించే పంట లపై కూడా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు. కొవ్వూరు నియోజకవర్గం లో 14884 మంది రైతులకు గాను 8 కోట్ల 39 లక్షల




రూపాయల చెక్ ను అంద చేశారు. ఈ మొత్తం రైతుల ఖాతాలోకి జమ అవుతాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతు రైతులు లాభదాయక పంటలు పండించుకునే ఆలోచన చేయాలని, రెట్టింపు ఆదాయం, దిగుబడులు సాధించాలని కోరారు. పురుగు మందులు తగ్గించి ప్రకృతి ఆధార వ్యవసాయం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం దిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ రేకపల్లి మంగమణి, మండల టీడీపీ నాయకులు సిద్దా దుర్గా ప్రసాద్, నామన పరమేశ్వరరావు, మద్దుకురి శ్యామ్ సుందర్, ముళ్ళపూడి రామచంద్రం, బిజెపి తాళ్లపూడి మండల అధ్యక్షులు రామకృష్ణ, అనపర్తి ప్రసాద్, కాకర్ల సత్యేంద్ర, అధికారులు జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్ పాల్, ప్రకృతి వ్యవసాయ శాఖ జిల్లా డి.పి.ఎం తాతారావు, ఉద్యాన వన శాఖ అధికారి శ్రీనివాస్, ఏ.ఓ రుచితతహసిల్దార్ లక్ష్మీ.లావణ్య, ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, వ్యవసాయ సిబ్బంది రైతులు ప్రజలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**



కొవ్వూరు శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త దేవగుత్తాపు లక్ష్మణరావు అన్నారు. కొవ్వూరు పట్టణంలోని 12వ వార్డు బసవరెడ్డి పేట నందు వేంచేసి ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు మార్చి 13వ తేదీ శుక్రవారం నుండి మార్చి 18వ తేదీ బుధవారం వరకు నిర్వహించుచున్న శు క్రవారం స్వామివారికి ఆరాధన విశ్వక్సేన పూజ పుణ్యాహవచనము రక్షాబంధనము అంకురార్పణ యోగశాల ప్రవేశము గరుడ పత ఆధివాసము నివేదన తీర్థ ప్రసాద గోష్టి జరిగాయి. సందర్భంగా శుక్రవారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేణుగోపాలాచార్యులు మాట్లాడుతూ పాల్గొన బహుళదశమి శుక్రవారం నుండి పాల్గొన్న బహుళ చతుర్దశి గురువారం వరకు ఆరు రోజులపాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలను ఆలయ ధర్మకర్త దేవగుత్తాపు లక్ష్మణరావు, పద్మావతి దంపతులు, ఆలయ కమిటీ సభ్యుల నేతృత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులు వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలలో పాల్గొని శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులు పాల్గొన్నారు.

# బైపాస్ బస్సులు కొవ్వూరు డిపో కి రావాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు బస్టాండ్ లోకి రాజమండ్రి నుండి వెళ్లే ఏలూరు విజయవాడ హైదరాబాద్ వెళ్లే బస్సులు రాకపోవడం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని కనిగంటి సాంబయ్య, పెనమకు జయరాజు అన్నారు. బస్సులు కొవ్వూరు బస్టాండ్ కి రావడం లేదని సమస్య తెలియజేయడానికి కొవ్వూరు పట్టణంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ని కలవడానికి వెళ్ళగా కనిగంటి సాంబయ్య పెరమాక జయరాజు మేనేజర్ లేకపోవడంతో డిపో సూపర్నెంట్ సమస్యను తెలియజేసామని వారు తెలియజేసారు అనంతరం సాంబయ్య మాట్లాడుతూ కొవ్వూరు నుండి ఏలూరు విజయవాడ హైదరాబాద్ వెళ్లేవారు వచ్చే ప్రయాణికులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాజమండ్రి నుండి వచ్చే బస్సులు గామన్ బ్రిడ్జి వద్ద నుండి వెళ్ళిపోతున్నాయని కొవ్వూరు బస్టాండ్ కి రావడం లేదని ప్రయాణికులు రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మహిళలకు రక్షణ లేదని దీనిపై అధికారుల స్పందించే బస్సులను కొవ్వూరు బస్టాండ్ లోకి వచ్చేలా చూడాలని ఆయన కోరారు.




# కొవ్వూరుప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చుట్టుపక్కల గ్రామాల నుండి నిత్యం వందల మంది రోగులు వైద్యం చేయించుకుంటూ ఉంటారు. కానీ అక్కడ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. రోగులకు ఉపయోగించే బెడ్ షీట్లను సిబ్బంది ఒక రోగికి ఉపయోగించిన బెడ్ షీట్ దానిపై బ్లడ్ మరకలు ఉన్న అలాగే వేరొక రోగికి వైద్యం చేస్తున్నారు. దీనిపై జనసేన పార్టీ కొవ్వూరు పట్టణ అధ్యక్షులు దేగల రాము ఆసుపత్రిని పరిశీలించి సిబ్బందిని ప్రశ్నించారు. దేగల రాము మాట్లాడుతూ కొవ్వూరు పట్టణ ప్రభుత్వాసుపత్రి చుట్టుపక్కల గ్రామాల నుంచి నిత్యం వందల మంది వచ్చి వైద్యం చేయించుకుంటారని కానీ ఇక్కడ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని డాక్టర్లు టైం అయినా ఉద్యోగానికి రారుని బెడ్ ల మీద ఉన్న బెడ్ షీట్లను మార్చడం లేదని దీని ద్వారా రోగులకు, చూడడానికి వచ్చిన వ్యక్తులకు ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెంది ఇతర రోగాలు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు దీనిపై సిబ్బందిని ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెబుతున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# గ్యాస్ సిలిండర్ కొరత లేదు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ఇరాన్ అమెరికా దేశాల మధ్య యుద్ధం నైపద్యంలో గ్యాస్ సిలిండర్ లభ్యత వినియోగంపై అనేక అపోహలుతో ప్రజలు ఆందోళన గురువు అవుతున్నారు , ప్రజలు ఎటువంటి అపోహలను నమ్మవద్దని నిరంతరం గ్యాస్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని కొవ్వూరు పట్టణంలో గల శివరామ్ ఏజెన్సీ అధినేత గుడివాక శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలో గ్యాస్ కొరత ఉందని ప్రజలు బెంబేలు అవుతున్న నేపథ్యంలో శు క్రవారం శివరాం గ్యాస్ ఏజెన్సీస్ నిర్వాహకులు గుడివాక శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని గ్యాస్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రస్తుతం ఆన్లైన్లో బుక్ అయితే మాత్రం గ్యాస్ సరఫరా చేస్తున్నామని యధావిధిగా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. గ్యాస్ దొరకదనే అపోహతో అవసరం లేని వారు గ్యాస్ బుక్ చేయడం వల్ల అవసరమైన వారికి గ్యాస్ కొరత ఏర్పడుతుందన్నారు. అందరూ ఒకేసారి గ్యాస్ బుకింగ్ చేయడంతో సర్వర్లు పనిచేయడం లేదని దయచేసి అవసరమైన వారు మాత్రమే గ్యాసన్ బుక్ చేసుకుని పొందాలని కోరారు.




# బస్టాండా.. పూలమ్మే దుకాణమా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు గామన్ బ్రిడ్జి టోల్ గేట్ దగ్గరలో కొవ్వూరు నుండి గామన్ బ్రిడ్జి హైవే ద్వారా పయనించే ఏలూరు విజయవాడ హైదరాబాద్ ప్రభుత్వ ప్రైవేటు బస్సులకు ఆపుదాలకు ఏర్పాటు చేసిన మినీ బస్టాండ్ ఆక్రమించి పూల దుకాణంగా మార్చి వ్యాపారం చేస్తున్నారు . అక్కడ కూర్చోవడానికి ఏర్పాటు చేసిన వాటిపై చీపురు కట్టలు వ్యాపారం చేస్తున్నారు. దీని ద్వారా నిత్యం ప్రయాణికులు ఎండలో నిలబడవలసి వస్తుంది మరియు వృద్ధులు స్త్రీలకు కూర్చునే చోటు దొరకటం లేదు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు దీనివల్ల బస్సులు ఆగడానికి కూడా ఇబ్బంది కలుగుతుంది. దీనిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే వేసవి దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయ పడుతున్నారు.






# గ్యాస్ ధరలు తగ్గించాలి - సిపిఎం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తక్షణం తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కొవ్వూరు పట్టణంలో అల్లూరి సెంటర్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి బీరా రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందర్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో ఆయిల్ గ్యాస్ నిలవలకు కొదవ లేదంటూనే వంట గ్యాస్ సిలిండర్ పై 60 రూపాయలు,వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై 115 రూపాయలు పెంపుదల చేయడాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రపంచ మార్కెట్లో గ్యాస్ ధరలు తక్కువగా ఉన్నప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంపుదల చేసిందని ఇప్పుడు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం సందర్భంగా సందెట్లో సడే మీయా అన్నట్లుగా ప్రతి ఒక్క లబ్ధిదారుడి పై ప్రభుత్వం ప్రత్యక్షంగా గ్యాస్ పెంపుదలతో పన్నుల భారాలు వేసిందన్నారు అమెరికా సామ్రాజ్యవాదానికి భారత ప్రభుత్వం లొంగిపోయి అంతర్జాతీయ పరిస్థితులను ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు ఇప్పుడు ఆ భారాలను ప్రజలపై రుద్దడం కొరకు ప్రయత్నం చేస్తుందన్నారు ఒకపక్క నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలకు కొనుగోలు శక్తి తగ్గిపోతా ఉంటే ప్రభుత్వం భారాలపై భారాలు వేస్తుందని తీవ్రంగా విమర్శించారు గ్యాస్ పెంపుదల భారాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు దగ్గు రాధాకృష్ణ కే. కనకారావు, మంచిలి వీరబాబు పాలిచర్ల జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.




# రైతుల ముఖంలో చిరునవ్వే ఎన్డీఏ ప్రభుత్వం ధ్యేయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన మరియు అన్నదాత సుఖీభ పథకాల లబ్ధిని ఉగాది పండుగకు రైతులకు కానుకగా ఇస్తున్న కేంద్ర రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం రైతుల కు పెట్టుబడి సాయంగా అందజేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, అన్నారు భారత ప్రధాని నరేంద్ర మోదీ కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా 22వ విడత రైతులకు పెట్టుబడి సాయం విడుదల చేశారు. దేశం అంతటా 9 వేల మంది రైతులకు 19 వేల కోట్ల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలో జమ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా బిజెపి టిడిపి జనసేన భాగస్వామ్య ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల 85 వేల మంది రైతులకు 1,874 కోట్ల రూపాయలను వారి ఖాతాలో జమ చేశారు. రాష్ట్రంలో శుక్రవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లబ్ధిదారులైన ప్రతీ రైతు ఖాతాలో 6, వేలు రూపాయలు జమ చేశారు. ఈ రెండు కార్యక్రమాలను పార్టీ నాయకులు రైతులతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర బిజెపి కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో టీవీ లైవ్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ.. ఈరోజు రైతుల ఖాతాలో జమ చేసిన 6 వేలురూపాయలతో కలిపి 2025-26 ఆర్థిక సంవత్సరంలో లబ్ధిదారులైన ప్రతీ రైతుకి 20,000 రూపాయల పెట్టుబడి సాయంను ఎన్డీఏ ప్రభుత్వం అందించింది. రైతుల ఆర్థిక భారం తగ్గించి వారికి మరింత మద్దతు అందించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి మరియు అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తున్నాయి. రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య రైతాంగానికి ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. రైతులకు స్థిరమైన ఆర్థిక మద్దతు అందించి వారి ముఖంలో చిరునవ్వును చూడడమే భారత ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ధ్యేయం అని పిక్కి నాగేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిల్లలమర్రి మురళీకృష్ణ, బోడపాటి ముత్యాలరావు, తాడిమల్ల విజయవాణి, కొండపల్లి రత్నసాయి, బాలదారి చక్రపాణి, ఆలపాటి రామక్రిష్ణ.. తదితరులు పాల్గొన్నారు.



# నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు చెయ్యాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం, ప్రధాన కేంద్రంగా ప్రక్కిలంక, పైడిమెట్ట గ్రామాలు అనేక ప్రభుత్వ కార్యాలయములు, అనేక హాస్పిటల్ లు, అనేక షాపులుతో బహుగా విస్తరించి యున్నది. త్వరలో డిగ్రీ కాలేజీ కూడా వచ్చుచున్నది. ఈ ప్రాంతం ఇంకా బహుగా విస్తరించుచున్నది. పేద ప్రజలకు,మహిళలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన కీర్తిశేషులు నందమూరి తారక రామారావు ని స్మరించుకొనుటకు ఎటువంటి విగ్రహం లేదు. అటువంటి మహానుభావుని విగ్రహం పైడిమెట్ట జంక్షన్ సెంటర్ నందు నెలకొల్పలని తాళ్లపూడి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు కోరుకుంటున్నారు. వారి మనోభావాలు గౌరవించి నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు చేసుకొనుటకు స్థలం, విగ్రహం పెట్టుటకు అనుమతి ఇప్పించమని శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరావు ని, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ ని తెలుగుదేశం పార్టీ నాయకుడు కొప్పాక జవహర్ విజయనంద కుమార్ కోరడమైనది.

